

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 284 మంగళవారం 13 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar




ముగిసిన జంతర్ మంతర్ శకం

- చారిత్రక పోరాటాలకు సజీవ సాక్ష్యం
- 1993 జైల్ భరో కార్యక్రమం నుంచి 2026 నీట్ పేపర్ లీకేజీ వివాదాల వరకు ఎన్నో కీలక ప్రజా ఉద్యమాలకు జంతర్ మంతర్ వేదికైంది
- ఇప్పుడు కేంద్ర హోంశాఖ ఆదేశాలతో ప్రస్థానం ముగిసిపోయింది.

మారనున్న తిరుపతి స్వరూపం

- వేల కోట్ల ప్రాజెక్టులకు చంద్రబాబు శంకుస్థాపన
- తిరుపతిలో రూ.3,222 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- అలిపిరి వద్ద భారీ ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మాణానికి శంకుస్థాపన
- టీటీడీ ఉద్యోగుల కోసం 418 ఎకరాల్లో నివాస లేఅవుట్ అభివృద్ధికి ఆమోదం
- భక్తుల సమాచారం కోసం 'వెంకటాద్రి యాప్'ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
- నగరంలో రూ.242 కోట్లతో 9 మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణానికి శ్రీకారం



అమరావతి

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి అభివృద్ధిలో మరో కీలక అధ్యాయం మొదలైంది. 'తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ' (తుడా) పరిధిలో సుమారు రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం శ్రీకారం చుట్టారు. అమరావతి సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో ఆయన ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు రూపొందించిన 'వెంకటాద్రి' యాప్‌ను కూడా సీఎం ఆవిష్కరించారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ ఎం. రవిచంద్ర, పాలకమండలి సభ్యులు, తిరుపతి జిల్లా కలెక్టర్, 'తుడా' అధికారులు పాల్గొన్నారు. తిరుమలపై రద్దీని తగ్గించి, భక్తులకు ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో అలిపిరి వద్ద భారీ ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. - మిగతా3లో




ఆరు రాష్ట్రాలు.. కొత్త బాధ్యతలు

- కేంద్రం కీలక నిర్ణయం..
- ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు!
- కేరళ నుంచి తమిళనాడుకు అర్లేకర్ బదిలీ..
- కేరళ గవర్నర్‌గా ఓం ప్రకాశ్ మాథుర్
- కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, సిక్కింలకూ కొత్త నియామకాలు

న్యూఢిల్లీ

దేశంలోని ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు కేరళ, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, ఉత్త రాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు సంబంధించి గవర్నర్ల నియామకాలు, బదిలీలపై రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పుల్లో భాగంగా ఇప్పటికే గవర్నర్లుగా పనిచేస్తున్న కొందరికి ఇతర రాష్ట్రాల బాధ్యతలు అప్పగించగా, - మిగతా3లో



బంగాళాఖాతంలో అల్పపీడనం

- దక్షిణ కోస్తా, రాయలసీమకు భారీ వర్ష సూచన
- దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం
- రానున్న రోజుల్లో అల్పపీడనంగా మారే అవకాశం
- అక్టోబర్ 14 నుంచి దక్షిణ కోస్తాంధ్ర, తమిళనాడులో భారీ వర్షాలు
- రాయలసీమ, కేరళ, కర్ణాటకలోనూ విస్తారంగా వానలు కురిసే సూచన
- ఈశాన్య రుతుపవనాల రాకకు అనుకూల పరిస్థితులు

భారత్‌లోకి చొరబడేందుకు యత్నం

- మందుపాతర పేలి లష్కరే కీలక కమాండర్ సహా నలుగురు ఉగ్రవాదులు మృతి!
- కృష్ణ ఘాటిలో మందుపాతరల పేలుడులో నలుగురు ఉగ్రవాదులు మృతి
- మృతుల్లో లష్కరే తోయిబా కమాండర్ మహమ్మద్ షైజాన్ ఉన్నట్లు సమాచారం
- పూంఛ్ జిల్లాలో ఎల్ఓసీ వెంబడి భద్రత కట్టుదిట్టం
- సత్వాల్-నాకి ప్రాంతంలోనూ పేలుడు కలకలం



రాజ్యాంగ సంస్థలను దూషించడం దారుణం

- కాంగ్రెస్ ఓ దిశానిర్దేశం లేని పార్టీ
- సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు నిరసన చేపట్టడంపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందన
- రాజ్యాంగ సంస్థలను బహిరంగంగా దూషించడం సరికాదు
- ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉంది



విజయవాడ వెస్ట్ బైపాస్‌పై ఘోర ప్రమాదం



- నలుగురు సజీవ దహనం!
- ఈవీ కారులో మంటలు చెలరేగి నలుగురి దుర్మరణం..
- మరొకరి పరిస్థితి విషమం
- రోడ్డు రెయిలింగ్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనా..
- ఘటనపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

విజయవాడ

విజయవాడ వెస్ట్ బైపాస్‌పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎలక్ట్రిక్ వాహనం (ఈవీ)లో మంటలు చెలరేగడంతో నలుగురు సజీవ దహనమయ్యారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. నంబూరులో జరిగిన ఓ ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు సమాచా రం. ఒకే కుటుంబానికి చెందినవారు సహా నలుగురు ప్రాణాలు - మిగతా3లో



కోర్టు పరిశీలనలో ఉన్న అంశాలపై సమావేశం నిర్వహించడం న్యాయ నైతికతకు విరుద్ధం

- కాంగ్రెస్ సీనియర్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ లేఖ
- 'సుప్రీంకోర్టుకు ఆ విషయంలో ఎలాంటి అధికారాల్లేవ్'
- "న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి చర్చించడం అనుచితం
- అలాగే, ఆయా అంశాలపై కోర్టులో భౌతికంగా లేదా ఆన్‌లైన్ ద్వారా పిటిషన్ దాఖలు చేయాలి

ఏపీలో స్థానిక సమరం

- మేయర్, మున్సిపల్ పీఠాల రిజర్వేషన్లు ఖరారు!
- 17 కార్పొరేషన్లు.. 106 మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ప్రకటించిన ప్రభుత్వం
- మేయర్ స్థానాల్లో బీసీలకు 5, ఎస్సీలకు 2, ఎస్టీకి ఒకటి.. జనరల్ మహిళలకు 5
- మున్సిపల్ అధ్యక్ష పీఠాల్లో బీసీలకు 36, ఎస్సీలకు 14
- ఎన్నికల షెడ్యూల్‌పై ఉత్కంఠ



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి రంగం సిద్ధమవుతోంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో మేయర్, చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ స్థానాలతో పాటు 106 మున్సిపాలిటీల అధ్యక్ష పీఠాలకు రిజర్వేషన్లు ప్రకటించింది. పురపోరుకు సంబంధించి షెడ్యూల్, నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఈ కేటాయింపులు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. ఏ పట్టణంలో ఏ సామాజిక వర్గానికి అవకాశం దక్కిందనే అంశంపై ఆశావహులు, రాజకీయ పార్టీలు లెక్కలు వేసుకుంటున్నాయి. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ స్థానాలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసింది. బీసీలకు ఐదు స్థానాలు కేటాయించగా, ఎస్సీలకు రెండు, ఎస్టీకి ఒక స్థానం దక్కింది. జనరల్ మహిళలకు ఐదు స్థానాలు - మిగతా3లో

ఆసుపత్రుల బిల్లులపై కేంద్రం సీరియస్

- వైద్య సేవల్లో పారదర్శకత పెంచేందుకు కేంద్రం కీలక నిర్ణయం
- ఆసుపత్రుల్లో చికిత్స చార్జీలను స్పష్టంగా ప్రదర్శించాలని రాష్ట్రాలకు ఆదేశం
- రోగులు ముందే ఖర్చుపై అంచనా వేసుకునేందుకు ఈ నిర్ణయం దోహదం
- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం ఈ నిబంధనలు అమలు చేయాలని సూచన
- విదేశీ రోగులకు అందించే ప్యాకేజీ రేట్లను కూడా ప్రదర్శించాలని విజ్ఞప్తి



విజయవాడ వెస్ట్ బైపాస్‌పై ఘోర ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి

కోల్పోవడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

రెయిలింగ్‌ను ఢీకొని.. కారులో మంటలు

ప్రాథమిక సమాచారం ప్రకారం.. వెస్ట్ బైపాస్‌పై ప్రయాణిస్తున్న ఎలక్ట్రిక్ కారు రోడ్డు పక్కనున్న రెయిలింగ్‌ను ఢీకొట్టినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో కారులో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. మంటలు వేగంగా వ్యాపించడంతో అందులో ప్రయాణిస్తున్నవారు బయటపడేందుకు అవకాశం లేకపోయినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. అయితే ప్రమాదానికి కచ్చితమైన కారణాలు, మంటలు చెలరేగడానికి దారితీసిన పరిస్థితులపై అధికారిక విచారణ పూర్తికావాల్సి ఉంది. వాహనం రెయిలింగ్‌ను ఢీకొట్టిన తీరు, ప్రమాదం జరిగిన సమయంలోని పరిస్థితులు, అగ్నిప్రమాదా నికి గల కారణాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

మృతులు వీరే..

ఈ ప్రమాదంలో నున్నకు చెందిన కొమ్మారెడ్డి రాందేవ్ (39), ఆయన తల్లి కొమ్మారెడ్డి అరుణ (56), కొమ్మారెడ్డి మహాత్ర (1), నంబూరుకు చెందిన తిగురు విజయ (48) మృతి చెందినట్లు గుర్తించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

నంబూరులో జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ప్రమాద వార్త తెలియగానే మృతుల బంధువులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తమవారు విగతజీవులుగా మారడంతో వారు



కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి ఆర్తనాదాలతో ఆ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది.

ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

విజయవాడ వెస్ట్ బైపాస్‌పై ఎలక్ట్రిక్ కారులో మంటలు చెలరేగి నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదం ఎలా జరిగిందనే అంశంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోడ్డు రెయిలింగ్‌ను కారు ఢీకొట్టడంతో మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా గుర్తించిన విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

నారా లోకేశ్ సంతాపం

ఈ దుర్ఘటనపై మంత్రి నారా లోకేశ్ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయవాడ వెస్ట్ బైపాస్‌పై జరిగిన ప్రమా దంలో నలుగురు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివే సిందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మృతులకు నివాళులర్పి స్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: హోంమంత్రి అనిత

విజయవాడ వెస్ట్ బైపాస్ ప్రమాదంపై హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మృతి చెందడం బాధాకరమని పేర్కొంటూ మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ప్రమాదంపై దర్యాప్తు

ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, వాహనం అదుపుతప్పడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కారు రెయిలింగ్‌ను ఢీకొన్న తీరు, మంటలు వ్యాపించిన పరిస్థితులు, ఇతర సాంకేతిక అంశాలను పరిశీలించాల్సి ఉంది. ప్రమాదానికి సంబంధించి దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

ఒకే ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోవడం విజయవాడ పరిసర ప్రాంతాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. క్షణాల్లో జరిగిన ఈ ఘోర ఘటనతో బాధిత కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. గాయపడిన వ్యక్తి ప్రాణాలతో బయటపడాలని బంధువులు ఆశిస్తున్నారు.

ఏపీలో స్థానిక సమరం..

-మొదటిపేజీ తరువాయి

కేటాయించారు. మరో నాలుగు స్థానాలను అన్‌రిజర్వ్‌డ్‌గా ప్రకటించారు. ఈ కేటాయింపులతో ప్రధాన నగరాల్లో మేయర్ అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీల్లో కసరత్తు మొదలుకానుంది. రిజర్వేషన్లకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేయడం, స్థానికంగా బలమైన నాయకులకు అవకాశాలు కల్పించడం పార్టీలకు కీలకంగా మారనుంది.

కార్పొరేషన్ల వారీగా మేయర్ రిజర్వేషన్లు

ప్రభుత్వం ప్రకటించిన వివరాల ప్రకారం కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.

ఎస్టీ: మంగళగిరి--తాడేపల్లి.

ఎస్సీ: రాజమహేంద్రవరం, కర్నూలు.

బీసీ మహిళ: మచిలీపట్నం, కాకినాడ.

బీసీ జనరల్: ఏలూరు, అనంతపురం, చిత్తూరు.

జనరల్ మహిళ: విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కడప, విశాఖపట్నం.

అన్‌రిజర్వ్‌డ్: తిరుపతి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు.

ఈ రిజర్వేషన్ల ప్రకారం విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు వంటి ప్రధాన నగరాల్లో మేయర్ స్థానాలపై రాజకీయ పార్టీల దృష్టి మరింత పెరగనుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన స్థానాల్లో ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులు అవకాశాల కోసం ప్రయత్నించనున్నారు.

106 మున్సిపల్ పీఠాల్లో బీసీలకు 36

మున్సిపాలిటీల అధ్యక్ష స్థానాల రిజర్వేషన్లను కూడా ప్రభుత్వం ఖరారు చేసింది. మొత్తం 106 స్థానాల్లో ఎస్టీలకు మూడు, ఎస్సీలకు 14, బీసీలకు 36, జనరల్ కేటగిరీకి 53 స్థానాలు కేటాయించారు. మహిళలకు ప్రాధాన్యం కల్పించేలా ఆయా వర్గాల్లో ప్రత్యేక కేటాయింపులు చేశారు. ఎస్టీలకు కేటాయించిన మూడు స్థానాల్లో ఒకటి ఎస్టీ మహిళకు దక్కింది. ఎస్సీలకు కేటాయించిన 14 స్థానాల్లో ఏడు ఎస్సీ మహిళలకు, మిగిలిన ఏడు ఎస్సీ కేటగిరీకి కేటాయించారు. బీసీలకు కేటాయించిన 36 స్థానాల్లో 18 బీసీ మహిళలకు, మరో 18 బీసీ కేటగిరీకి దక్కాయి. జనరల్ కేటగిరీలో 26 స్థానాలు, జనరల్ మహిళలకు 27 స్థానాలు కేటాయించారు. మొత్తంగా మహిళలకు అన్ని వర్గాల్లోనూ ప్రాతినిధ్యం కల్పించేలా రిజర్వేషన్లు ఖరారు చేశారు.

జనరల్ స్థానాల్లో ఆశావహుల హడావుడి

జనరల్ కేటగిరీకి కేటాయించిన మున్సిపాలిటీల్లో పోటీ చేసేందుకు ఆశావహులు సిద్ధమవుతున్నారు. తణుకు, తెనాలి, గురజాల, తాడేపల్లిగూడెం, అమలాపురం, ఎమ్మిగనూరు, కావలి, ప్రొద్దుటూరు, నందిగామ, కందుకూరు, మండపేట, దాచేపల్లి, నగరి, చీమకుర్తి, రాయదుర్గం, గిద్దలూరు, వినుకొండ, గొల్లప్రోలు, అద్దంకి, పెద్దాపురం, ధర్మవరం, బద్వేలు, దర్శి, మార్కాపురం, మైదుకూరు, నరసరావుపేట మున్సిపాలిటీలను జనరల్ కేటగిరీకి కేటాయించినట్లు అందిన వివరాలు పేర్కొంటున్నాయి. ఈ స్థానాల్లో పార్టీ టికెట్ల కోసం పోటీ పెరిగే అవకాశం ఉంది. స్థానికంగా ప్రజాదరణ, పార్టీతో అనుబంధం, గత ఎన్నికల్లో సాధించిన ఫలితాలు అభ్యర్థుల ఎంపికలో కీలకంగా మారనున్నాయి.

జనరల్ మహిళలకు కేటాయించిన మున్సిపాలిటీలు

మహిళలకు కేటాయించిన జనరల్ స్థానాల్లో కనిగిరి, కమలాపురం, కొవ్వూరు, వెంకటగిరి ఉన్నాయి. అలాగే బుచ్చిరెడ్డిపాలెం, ఎలమంచిలి, కల్యాణదుర్గం, ఆత్మకూరు, నరసాపురం, పలాస, పెడన, పలమనేరు, జమ్మలమడుగు, ఆకివీడు, పొన్నూరు, భీమవరం, చిలకలూరిపేట, జగ్గయ్యపేట, ఆమదాలవలస, మాచర్ల మున్సిపాలిటీలను కూడా జనరల్ మహిళా కేటగిరీకి కేటాయించినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి. ఈ కేటాయింపులతో మహిళా నాయకులకు స్థానిక రాజకీయాల్లో కీలక అవకాశాలు లభించనున్నాయి. వివిధ పార్టీల్లో మహిళా అభ్యర్థుల ఎంపికపై చర్చలు ఊపందుకునే అవకాశం ఉంది.

ఎస్టీ, ఎస్సీ స్థానాలపై ప్రత్యేక దృష్టి

ఎస్టీ కేటగిరీలో కర్నూలు జిల్లా ఆత్మకూరు, ఆలూరు మున్సిపాలిటీలను కేటాయించినట్లు వివరాలు పేర్కొంటున్నాయి. గూడూరు మున్సిపాలిటీని ఎస్టీ మహిళకు కేటాయించినట్లు సమాచారం. ఎస్సీ కేటగిరీలో ఉయ్యూరు, సామర్లకోట, పిఠాపురం, నూజివీడు, కుప్పం, పొదిలి, బాపట్ల ఉన్నాయి. ఎస్సీ మహిళా కేటగిరీలో చింతలపూడి, సూళ్లూరుపేట, కొండపల్లి, నిడదవోలు, ఏలేశ్వరం, గుత్తి, చీరాల మున్సిపాలిటీలను కేటాయించినట్లు అందిన జాబితా పేర్కొంటోంది. ఈ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో రాజకీయ పార్టీలు స్థానిక సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది.

బీసీ స్థానాల్లో పోటీకి సిద్ధమవుతున్న నాయకులు

బీసీ కేటగిరీకి కేటాయించిన మున్సిపాలిటీల్లో పిడుగురాళ్ల, పుత్తూరు, బేతంచర్ల, రామచంద్రాపురం, సత్తెనపల్లి, శ్రీకాళహస్తి, మదనపల్లె, తాడిపత్రి ఉన్నాయి. తిరువూరు, నంద్యాల, హిందూపురం, మడకశిర, నెల్లిమర్ల, పుట్టపర్తి, పెనుకొండ, రాయచోటి, తాడిగడప, బి.కొత్తకోట కూడా ఈ కేటగిరీలో ఉన్నట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి. బీసీ మహిళా కేటగిరీలో పాలకొండ, తుని, పాలకొల్లు, కదిరి, పుంగనూరు, రాజంపేట, గుడివాడ, రాజాం, గుంతకల్లు ఉన్నాయి. వీటితో పాటు నందికొట్కూరు, ముమ్మిడివరం, ఆళ్లగడ్డ, సాలూరు, ఇచ్ఛాపురం, నర్సీపట్నం, ఎర్రగుంట్ల, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలను కూడా బీసీ మహిళా కేటగిరీకి కేటాయించినట్లు సమాచారం.

బీసీలకు మొత్తం 36 అధ్యక్ష స్థానాలు దక్కడంతో ఈ వర్గానికి చెందిన నాయకులు ఎన్నికల్లో తమ బలాన్ని నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ టికెట్ల కోసం పోటీ పెరగడంతో పాటు స్థానికంగా రాజకీయ సమీకరణాలు మారే అవకాశముంది.

నోటిఫికేషన్‌పై ఉత్కంఠ

రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై ఆసక్తి పెరిగింది. ఎన్నికల షెడ్యూల్, నామినేషన్ల స్వీకరణ, ప్రచార గడువు, పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలపై స్పష్టత కోసం రాజకీయ పార్టీలు, ఆశావహులు ఎదురుచూస్తున్నారు. రిజర్వేషన్లకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేయడం, వార్డులవారీగా బలాబలాలను అంచనా వేయడం, స్థానిక సమస్యల ఆధారంగా ప్రచార వ్యూహాలను సిద్ధం చేయడం వంటి పనుల్లో పార్టీలు నిమగ్నమయ్యే అవకాశం ఉంది.

స్థానిక రాజకీయాల్లో కీలక మార్పులకు అవకాశం

మున్సిపల్ ఎన్నికలు పట్టణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీలకు కీలకం. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పట్టణాభివృద్ధి వంటి స్థానిక సమస్యలు ఈ ఎన్నికల్లో ప్రధాన అంశాలుగా మారనున్నాయి. రిజర్వేషన్ల ఖరారుతో ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు ప్రాతినిధ్యం దక్కే అవకాశాలు స్పష్టమయ్యాయి. ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ల ఆధారంగా తదుపరి ఎన్నికల ప్రక్రియ కొనసాగనుంది. తుది నోటిఫికేషన్, అధికారిక జాబితా విడుదలైన తర్వాత మున్సిపాలిటీల వారీగా అభ్యర్థుల ఎంపికపై మరింత స్పష్టత రానుంది. రిజర్వేషన్ల ప్రకటనతో ఏపీలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఏ పార్టీ ఎన్ని స్థానాలను కైవసం చేసుకుంటుంది? ఎవరికి టికెట్లు దక్కుతాయి? ఏ సామాజిక వర్గం నుంచి ఎవరెవరు బరిలోకి దిగుతారు? అన్న అంశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ జోరందుకోనుంది.

‘అమరావతి నుంచి చెత్త వరకూ అంతా దోపిడీనే’

తాడేపల్లి: అమరావతి మొదలుకొని చెత్త వరకూ చంద్రబాబు ప్రభుత్వంలో అంతా దోపిడీనే జరుగుతుందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. చెత్తలోనూ రూ. 1200 కోట్లకుపైగా దోపిడీకి కూటమి ప్రభుత్వం స్కెచ్ వేసిందని మండిపడ్డారు. చెత్తను కూడా వదలకుంటా దోచుకుంటున్న చెత్త ప్రభుత్వమని ధ్వజమెత్తారు. లెగసీ పేస్ట్ పేరుతో భారీ కుంభకోణానికి తెరలేపారంటూ మండిపడ్డారు చంద్రశేఖర్‌రెడ్డి. టన్ను చెత్త ప్రాసిసింగ్‌కు రూ. 800 చొప్పున బిల్లులు కడుతున్నారన్నారు.

‘చెత్త పరిమాణాన్ని అమాంతం పెంచి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు సమర్పించిన అఫిడవిట్లలోనే భారీ వ్యత్యాసాలు. మొదట 85 లక్షల టన్నుల చెత్త ఉందన్న ప్రభుత్వం.. ఇప్పుడు 1.62 కోట్ల టన్నులకు లెక్కలు పెంచింది. ఐదు నెలల వ్యవధిలో చెత్త పరిమాణం దాదాపు రెట్టింపు ఎలా అయింది?, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణ చెప్పిన లెక్కలకే పొంతన లేదు. చీఫ్ సెక్రటరీ సంతకాలతో సమర్పించిన అఫిడవిట్లలో పరస్పర విరుద్ధమైన లెక్కలు చెబుతున్నారు. ఇప్పటికే తొలగించామని చెప్పిన చెత్తను మళ్లీ లెక్కల్లో చూపించి బిల్లులు పెడుతున్నారు. కడపలో 1.08 లక్షల టన్నుల చెత్తను 8.41 లక్షల టన్నులకు పెంచినట్లు ఆరోపణలున్నాయి. అనంతపురంలో పూర్తిగా తొలగించామన్న 3.32 లక్షల టన్నుల చెత్త.. మళ్లీ 7.10 లక్షల టన్నులుగా ఎలా మారింది? తిరుపతిలో 2.04 లక్షల టన్నుల చెత్తను తొలగించామని చెప్పి.. మళ్లీ 7.42 లక్షల టన్నులకు లెక్కలు పెంచారు, ప్రొద్దుటూరులో 57 వేల టన్నుల నుంచి 4.04 లక్షల టన్నులకు చెత్త లెక్కలు పెంచారు. కుప్పంలో 2,555 టన్నుల చెత్తను తొలగించామని చెప్పి.. మళ్లీ 35 వేల టన్నులుగా చూపించారు. చెత్త లెక్కల్లో భారీ తేడాలపై చంద్రబాబు, నారాయణ సమాధానం చెప్పాలి. చెత్త తొలగించకుండానే తొలగించినట్లు తప్పుడు బిల్లులు సృష్టిస్తున్నారు. పరిపాలనా అనుమతులు లేకుండానే చెత్త టెండర్లు ఎలా అప్పగించారు?, జైపూర్‌లో ప్రైవేట్ భవనంలో రహస్య సమావేశాలు నిర్వహించి చెత్త కాంట్రాక్టులు ఖరారు చేశారు. ఇతర కాంట్రాక్టర్లను విజిలెన్స్ విచారణల పేరుతో బెదిరించి టెండర్లకు దూరం చేశారు. అక్టోబర్ 2, 2025 నాటికి చెత్త తొలగిస్తామని చెప్పిన హామీ ఏమైంది?, చెత్తను ప్రాసెస్ చేయకుండా డంపింగ్ యార్డుల్లో తగలబెడుతున్నారు.

వందకు పైగా పట్టణ స్థానిక సంస్థల పరిధిలో చెత్తను తగలబెడుతున్నట్లు ఫొటోలు, వీడియోలు ఉన్నాయి. చెత్తను తగలబెట్టి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతోంది కూటమి ప్రభుత్వం. చెత్త కుంభకోణానికి సంబంధించిన ఆధారాలను ఎన్జీటీకి సమర్పిస్తాం. లెగసీ వేస్ట్ తొలగింపు ప్రక్రియను 2021లోనే ప్రారంభించిన ఘనత వైఎస్ జగన్ ప్రభుత్వానిది. వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన క్లాప్(జూఫ్రా) కార్యక్రమంతోనే పారిశుధ్య రంగంలో సంస్కరణలు. వైఎస్సార్‌సీపీ హయాంలోనే 41 లక్షల టన్నులకు పైగా లెగసీ వేస్ట్ తొలగించినట్లు కూటమి ప్రభుత్వ తొలి అఫిడవిట్‌లోనే వెల్లడించింది. వైఎస్ జగన్ చేసిన పనులను తమ ఖాతాలో వేసుకుని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. వైఎస్సార్‌సీపీ చేసిన పారిశుధ్య సంస్కరణలను కప్పిపుచ్చి చెత్త పేరుతో చంద్రబాబు రాజకీయాలు. రూ.600 కోట్లతో 107 చెత్త ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటులోనూ కమీషన్ల దందా జరుగుతోంది. చెత్త పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. చెత్త కుంభకోణంపై స్వతంత్ర విచారణ జరిపించి వాస్తవాలను బయటపెట్టాలి’ అని డిమాండ్ చేశారు.

ఆరు రాష్ట్రాలు.. కొత్త బాధ్యతలు

-మొదటిపేజీ తరువాయి

మరికొందరికి తొలిసారిగా గవర్నర్ పదవులు కేటాయించారు. తాజా నిర్ణయం ప్రకారం సిక్కిం గవర్నర్‌గా ఉన్న ఓం ప్రకాశ్ మాథూర్‌ను కేరళ గవర్నర్‌గా నియమించారు. కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు తమిళనాడు బాధ్యతలు అప్పగించారు. ఝార్ఖండ్‌కు చెందిన సీనియర్ నాయకుడు బ్రిజ్ మోహన్ రామ్‌ను ఒడిశా గవర్నర్‌గా నియమించారు. డాక్టర్ సుధా యాదవ్‌కు కర్ణాటక గవర్నర్ బాధ్యతలు అప్పగించగా, డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్‌ను ఉత్తరాఖండ్ గవర్నర్‌గా నియమించారు. దుష్యంత్ గౌతమ్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

కేరళ నుంచి తమిళనాడుకు అర్లేకర్

గవర్నర్ల నియామకాల్లో ప్రధాన మార్పుగా కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను తమిళనాడుకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సిక్కిం గవర్నర్‌గా పనిచేస్తున్న ఓం ప్రకాశ్ మాథూర్‌ను కేరళకు నియమించారు. దీంతో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్ల బాధ్యతల్లో మార్పులు చోటుచేసుకున్నాయి.

కొత్తగా నలుగురికి అవకాశం

ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు బ్రిజ్ మోహన్ రామ్, డాక్టర్ సుధా యాదవ్, డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్, దుష్యంత్ గౌతమ్‌లను నియమించారు. ఈ నియామకాలతో ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవులకు కొత్త వ్యక్తులు బాధ్యతలు చేపట్టనున్నారు. గవర్నర్లు రాష్ట్రాల్లో రాజ్యాంగ పరిరక్షణ, శాసనసభ సమావేశాలకు సంబంధించిన రాజ్యాంగపరమైన విధులు, ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన సందర్భోచిత బాధ్యతలు నిర్వహిస్తారు.

బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే అమలు

రాష్ట్రపతి భవన్ ప్రకటన ప్రకారం ఈ నియామకాలు సంబంధిత వ్యక్తులు తమ కొత్త పదవుల బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. కొత్త గవర్నర్లు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వహించనున్నారు. ఆరు రాష్ట్రాలకు సంబంధించి చేపట్టిన ఈ నియామకాలు, బదిలీలు దేశవ్యాప్తంగా రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

కొత్త గవర్నర్ల జాబితా

కేరళ -- ఓం ప్రకాశ్ మాథూర్

తమిళనాడు -- రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్

ఒడిశా -- బ్రిజ్ మోహన్ రామ్

కర్ణాటక -- డాక్టర్ సుధా యాదవ్

ఉత్తరాఖండ్ -- డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్

సిక్కిం -- దుష్యంత్ గౌతమ్

మారనున్న తిరుపతి స్వరూపం

-మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా రూ.1,332 కోట్లతో యాత్రికుల కోసం వసతి సముదాయాలు నిర్మించనున్నారు. నాలుగు బ్లాకుల్లో 2,700 గదులు అందుబాటులోకి రానుండగా, రోజుకు 15 వేల మందికి పైగా భక్తులు బస చేసే వీలుంటుంది.

రూ.160 కోట్లతో నిర్మించే నూతన అన్నప్రసాద కేంద్రంలో ఒకేసారి 6 వేల మంది భక్తులు భోజనం చేయవచ్చు. వీటితో పాటు రూ.486 కోట్లతో నాలుగు పిలిగ్రిమ్ ఎమినిటీస్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తారు. వీటిలో ఒకేసారి 16 వేల మంది భక్తులు విశ్రాంతి తీసుకోవచ్చు. రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపేలా బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయం, రూ.90 కోట్లతో 30 బస్ బేలతో కూడిన ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ కూడా ఈ టౌన్‌షిప్‌లో భాగంగా ఉండనున్నాయి.

టీటీడీ ఉద్యోగుల సొంతింటి కల సాకారం

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న టీటీడీ ఉద్యోగుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 418 ఎకరాల విస్తీర్ణంలో 5,192 మంది టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను కేటాయించే లేఅవుట్ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ లేఅవుట్‌లో అంతర్గత బీటీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు రూ.230 కోట్లు వెచ్చించనున్నారు.

మాస్టర్ ప్లాన్ రహదారులతో మారనున్న రూపురేఖలు

తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రూ.242 కోట్ల వ్యయంతో 9 మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణ పనులను కూడా సీఎం ప్రారంభించారు. ఈ రహదారుల నిర్మాణం పూర్తయితే నగరంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడనుంది. ప్రత్యేకించి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి మూడు కొత్త మాస్టర్ ప్లాన్ రహదారులను నిర్మించనున్నారు. ఈ సమగ్ర ప్రాజెక్టుల ద్వారా తిరుపతిని ఆధ్యాత్మిక రాజధానిగా మాత్రమే కాకుండా, అత్యుత్తమ మౌలిక వసతులున్న నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

స్థానిక సంస్థల ఎన్నికలపై సోషల్ మీడియా విభాగానికి సజ్జల దిశానిర్దేశం

తాడేపల్లి : సోషల్ మీడియా విభాగం కేవలం పోస్టులు పెట్టే వ్యవస్థ కాదు.. పార్టీ సందేశాన్ని



ప్రజల్లోకి తీసుకెళ్లే శక్తిగా మారాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సోషల్ మీడియా విభాగం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు దొడ్డా అంజిరెడ్డి, లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. “గ్రామస్థాయి వరకు నెట్‌వర్క్‌ను విస్తరించి, లోకల్ కంటెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎన్నికల్లో ప్రతి ఘటనను విజువల్ ఎవిడెన్స్‌గా రికార్డు చేయాలి. సోషల్ మీడియా పోస్టుల్లో భాష హుందాగా, విషయం బలంగా ఉండాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సోషల్ మీడియా విభాగం అత్యంత కీలకంగా వ్యవహరించాలి. కంటెంట్ క్రియేట్ చేయడం ఒక్కటే కాదు, పార్టీ నుంచి వచ్చే మెసేజ్‌లను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. సోషల్ మీడియా పార్టీ వ్యవస్థకు శరీరంలో రక్త ప్రసరణలాంటిది. ప్రజా భిప్రాయాన్ని చేరుకోవడంలో, పార్టీ వాదనను ప్రజల ముందు ఉంచడంలో దాని పాత్ర అత్యంత కీలకం. సోషల్ మీడియా విభాగం అన్ని అనుబంధ విభాగాలతో అనుసంధానమై పనిచేయాలి. గ్రామం, మండలం, నియోజకవర్గం వారీగా నెట్‌వర్క్ పెంచాలి.లోకల్ కంటెంట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి” అని పిలుపునిచ్చారు.

కమల్ అమృత్ వాణి-284



పరోపకారే యా బుద్ధిః సా బుద్ధిః సార్థకా భవేత్।
పరదుఃఖే స్పందనం హి మానవత్వస్య లక్షణమ్॥
తాత్పర్యం. తన గురించి మాత్రమే ఆలోచించే వ్యక్తి స్వార్థానికి పరిమితమవుతాడు; ఇతరుల మేలు కోరే వ్యక్తి మానవత్వానికి ప్రతీకగా నిలుస్తాడు.పక్కవారి కష్టాన్ని చూసి కనీసం స్పందించగలగడం మనలోని మంచితనానికి తొలి సంకేతం.సహాయం ఎప్పుడూ ధనంతోనే చేయాల్సిన అవసరం లేదు..ఓదార్పు మాట, ఆప్యాయమైన పలకరింపు, అవసరమైనప్పుడు అందించే చిన్న సహకారం కూడా గొప్పదే.ఇతరుల బాధను తగ్గించగలిగినప్పుడు మన జీవితం మరొకరి ఆశకు ఆధారమవుతుంది. మన వల్ల ఒకరి ముఖంలో చిరునవ్వు పూస్తే,ఆ చిరునవ్వే మనిషిగా మనం సాధించిన నిజమైన సంపద.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

జేఎన్‌టీయూ పులివెందులలో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు 'ఆశ్రయ్ 2k26' ఘనంగా ప్రారంభం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 12

పులివెందుల లోని జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు (సింపోజియం) 'ఆశ్రయ్ 2k26' (ూుంవ్మతీుఎ 2k26) సోమవారం కళాశాల ప్రాంగణంలో అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ వేదుకలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ ప్రభుత్వ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సదస్సు ప్రత్యేక సంచిక (సావెనీర్)ను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. విష్ణు వర్ధన్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో సివిల్ ఇంజనీరింగ్ రంగానికి మళ్ళీ మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇప్పటి నుంచే కష్టపడి నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఖచ్చితంగా ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు సాధించవచ్చని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో 'ఆశ్రయ్ 2k26' సావనీర్‌ను విడుదల చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎ. దామోదర్ రెడ్డి , ప్రతి ఓటమి కూడా ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవడానికి, సరికొత్త ఆలోచనలను పెంపొందించుకోవడానికి ఒక మంచి అవకాశమని విద్యార్థులకు గుర్తుచేశారు. దేశ మౌలిక సదుపాయాల కల్పన, రవాణా రంగ అభివృద్ధి, నీటి వనరుల నిర్వహణ మరియు మరింత సురక్షితమైన నిర్మాణాలను చేపట్టడానికి భారతదేశానికి సివిల్





ఇంజనీర్ల అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేస్తూ, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. స్టాఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. శివనాథ్ రెడ్డి ప్రసంగిస్తూ, ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు సివిల్ ఇంజనీర్లు సమాజ నిర్మాణానికి అందించిన సహకారాన్ని కొనియాడారు. ఇతర విభాగాల విద్యార్థులు ఉపాధ్యాయులు, పుస్తకాల ద్వారా నేర్చుకుంటే, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రకృతి నుండి ఎన్నో విషయాలను మార్గదర్శకంగా తీసుకుని నేర్చుకుంటారని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మేడమ్ మాట్లాడుతూ, "ఇంజనీరింగ్ అంటేనే సమాజం కోసం వనిచేసే సివిల్ ఇంజనీరింగ్" అని ఈ విభాగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎర్. మణికంఠ మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నిరంతర శ్రమ, కష్టపడి పనిచేయడమే ఏకైక సూత్రం అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. మరో పూర్వ విద్యార్థి మిస్టర్ భరత్ మాట్లాడుతూ, యువ ఇంజనీర్లు కేవలం ఉద్యోగాల వైపు కాకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని, సొంత ఆలోచనలతో స్టార్టప్‌లను స్థాపించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ మూడు రోజుల జాతీయ స్థాయి సదస్సులో వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు, సబ్జెక్ట్ నిపుణులు పాల్గొంటున్నారు. ఈ సదస్సులో భాగంగా విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి స్టాడ్ ప్రో సాఫ్ట్‌వేర్ మరియు ఆధునిక సర్వేయింగ్ పద్ధతులపై రోవర్ సర్వే వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నారు. వీటితో పాటు ఆధునిక సివిల్ ఇంజనీరింగ్ సవాళ్లపై పిపిటి ప్రెజెంటేషన్లు, పోస్టర్ ప్రెజెంటేషన్లు మరియు వలు సాంకేతిక పోటీలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

గాయిత్రి దేవి అలంకారం అమ్మవారు

-శ్రీ వారి ఆలయం లో కూర్మ అవతారం చిన్న వాహన పల్లకి సేవ





సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 12

సోమవారం సింహాద్రిపురం లో రెండోరోజు మండల కేంద్రమైన సింహాద్రి పురం లో రెండో రోజు దసరా వేడుకల తో వీధులు కిట కిట లడాయి, ఆరు ఆలయాలలో శరావన్న వ రాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా సాగుతున్నాయి శ్రీ వారి ఆలయం లో శ్రీవారు కూర్మావతార చిన్న వాహన పల్లకిలో,మాడవీధుల్లోతిరిగారు, అలాగే పాతూరు కొత్తూరు బైపాస్ రోడ్డు లలోలోని చౌడేశ్వరి అమ్మవారు గాయిత్రిదేవి అలంకారం లో భక్తులనుకను విందు చేసారు. గ్రామ దేవత పెద్దమ్మ ఆలయం లో అమ్మవారు బ్రహ్మ చారి నీ దేవి అలంకారం లోభక్తులను మంత్ర ముగ్ధలను చేసారు ఆయా ఆలయాల వద్ద మహిళలచే సామూహిక కుంకుమార్చన పూజలను నిర్వ హించారు.పంచామృత అభిషేకపూజలు అమ్మ వార్లకు వడి బియ్యం సమర్పించి మహిళలు భక్తిని చాటుకున్నారు ఆలయాల వద్ద వివిధ రకాల ప్రసాదాలు ఆలయాల కమిటీ సభ్యులు పంపించేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులు పోటెత్తారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు

పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యం

-మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య





సింహాద్రిపురం కదిలించే వాం అక్టోబర్ 12

సింహాద్రిపురం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ రేటరీ ని సోమవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని ల్యాబొరేటరీని తనిఖీ చేసి, రక్త పరీక్షలు మరియు రోగ నిర్ధారణ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా నివాసాల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.నీటి తొట్టెలు, డ్రమ్ములు, కూలర్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకుంటూ మూతలు బిగించాలి. దోమ కాటుకు గురికాకుండా దోమతెరలు, రక్షణ సాధనాలు ఉపయోగించాలి. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి అని, ?జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రానికి వచ్చి ఉచిత రక్త పరీక్షలు చేయించుకోవాలి అని సిద్దయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ ప్రసన్న పాల్గొన్నారు.

కనుల పండుగగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

-మీనాక్షి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు

-భక్తిశ్రద్ధలతో హోమ పూజలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 12



పులివెందుల పట్టణ పరిధిలో దేవీ నవరాత్రి ఉత్సవాలు కనుల పండుగగా కొనసాగుతుండగా, మీనాక్షి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అమ్మవారి శాలలో రెండవ రోజు సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శర్మ మరియు ఓలమయ్య ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు మరియు ఉభయదారుల పర్యవేక్షణలో ఉదయం అభిషేకం మహా మహా మంగళ హారతులు తదితర పూజా కార్యక్రమాల అనంతరం ఉభయ దారుంచే గణపతి ఆవాహిత కోణాలు ధన్వంతరి హోమం మీనాక్షి హోమం తదితర విశేష పూజలు కొనసాగాయి. అనంతరం సాయంకాల సమయాన వాసవి అమ్మవారు మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తమ ముక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ వది రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలలో వాసవి అమ్మవారు వివిధ అలంకారంలో దర్శనమిచ్చునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆశించారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటుచేసి అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు మరియు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

బాలా త్రిపుర సుందరీ దేవి

అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

-శ్రీ నందీశ్వరాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు



వేంపల్లె అక్టోబర్ 12 (కదిలించే వార్త):

వేంపల్లె మండలం నందిపల్లె గ్రామంలోని శ్రీ నందీశ్వరాలయంలో అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అందంగా అలంకరించిన అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.బాలా త్రిపుర సుందరీ దేవి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సకల శుభాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. అమ్మవారి దివ్యదర్శనంతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై నిఘా - పోలీసుల ప్రత్యేక తనిఖీలులి

-పులివెందుల పట్టణం, పరిసర గ్రామాల్లో విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లులి

-స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్రమ కార్యకలాపాల కట్టడికి, తనిఖీలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 12





వైఎస్సార్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై నిఘా లక్ష్యంగా సోమవారం తెల్లవారుజామున పులివెందుల పట్టణం, పరిసర గ్రామాల్లో పులివెందుల డి.ఎస్పీ శ్రీ బి.మురళి నాయక్ పర్యవేక్షణలో పోలీసు అధికారులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. పులివెందుల పట్టణ పరిధిలోని భాకరాపురం, నగరిగుట్ట, వెంకటాపురం, ఎర్రగుడిపాలెం, రోటరీపురం, సియోన్‌పురం ప్రాంతాలతో పాటు, పులివెందుల పరిసర ప్రాంతాల్లోని పెద్దరంగాపురం, ఉలిమెళ్ల గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. అలాగే ఎన్నికల భద్రతలో భాగంగా పెద్దరంగాపురం, బసిరెడ్డి పల్లి, చిన్న కొండప్ప కాలనీ, పార్నపల్లి రింగ్ రోడ్, ఆర్. వెలమవారి పల్లి గ్రామంలో నాకాబందీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, ప్రాంతాలు, వాహనాలపై తనిఖీలు నిర్వహిస్తూ, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను హెచ్చరిస్తూ, ఎలాంటి నేరాలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ అప్రమత్తంగా వనిచేస్తోందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన భద్రతా చర్యలు కొనసాగిస్తామని పోలీసు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు, రూరల్ సి.ఐ శాంతిలాల్, పులివెందుల ట్రాఫిక్ సి.ఐ ప్రసాద రావు, పులివెందుల సబ్ డివిజన్ లోని ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనచోదకులకు ఆటంకము కలగకుండా మరమ్మత్తులు

-వాహన చోదకుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని, హైవేరోడ్డునందు ఏర్పడిన గుంతకు మరమ్మత్తులు

-ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ : ప్రసాదరావులి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 12





పులివెందుల డి.యస్.పి మురళి ఆదేశాల మేరకు, పులివెందులటౌన్, పార్నపల్లి రింగ్ రోడ్ నుండి ముద్దనూరురింగ్ రోడ్ నకు వెళ్ళు బైపాస్ రోడ్డులోని రాజారెడ్డి కాలనికివెళ్ళు రోడ్డువద్ద ఏర్పడిన గుంతకు వాహన చోదకుల ప్రాణభద్రతను దృష్టిలోఉంచుకొని జె సి బి సహాయముతో గుంతను మట్టితో పూడ్చి వాహనచోదకులకు ఆటంకము కలగకుండా స్వయముగా మరమ్మత్తులు చేపట్టిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు. ఈసందర్భముగా ఇన్స్పెక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ.. పులివెందులటౌన్ ఏరియాలోని నేషనల్ హైవే రోడ్డు మరమ్మత్తుల కారణముగా, వాహన చోదకులు అటువైపువెళ్ళు సమయములో జాగ్రత్తతో వ్యవహ రించాలని ఇన్స్పెక్టర్ సూచించారు. అదేవిధ ముగా ప్రతివాహన చోదకుడు సరైన డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వెహికల్ రికార్డ్స్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా తితిదే- తుడా అభివృద్ధి

పనులకు రూ. 3,222.12 కోట్ల వ్యయంతో తిరుపతి సమగ్ర అభివృద్ధికి శ్రీకారం

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 12 అక్టోబర్



రూ. 242.12 కోట్ల వ్యయంతో తుడా మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ అనుసంధానగా మూడు రోడ్లకు 3.6 కిమీ రూ. 115.23 కోట్లు.. తుడా పరిధిలోని మరో కీలక 6 మాస్టర్ ప్లాన్ రోడ్లకు రూ. 126.89 కోట్ల నిధులు కేటాయింపు ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత చెక్ పెడుతూ.. చీ-71, చీ-140 జాతీయ రహదారులను కలిపే 60, 80, 100 అడుగుల విశాల రహదారుల నిర్మాణం ట్రాఫిక్ రద్దీ నివారణ తో పాటు తిరుపతి జిల్లా అభివృద్ధికి పెద్దపీట,ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దడమే లక్ష్యం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు

-తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వెంకటేశ్వర్లు గారు, జేసీ ఉ తుడా వీసీ ఆర్. గోవిందరావు గారు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని గారు, ఆరణి శ్రీనివాసులు గారు, టీటీడీ సభ్యులు, అధికారులు లి ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నగర రూపురేఖలను సమూలంగా మార్చేందుకు,భవిష్యత్ తరాల అవసరాలకు తగ్గట్లుగా మౌలిక రవాణా వసతులను మెరుగుపరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి ప ట్టణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి నగర రూపురేఖలు మార్చేందుకు,పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా రూ. 242.12 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న కీలక మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణ వనులకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా డాలర్స్ దివాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు తిరుపతి కలెక్టర్ కా.ర్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు గారు, జాయింట్ కలెక్టర్ ఉ తుడా వైస్ ఛైర్మన్ ఆర్. గోవిందరావు గారు, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు గారు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని గారు, తితిదే బోర్డు సభ్యులు, తితిదే ఉన్నతాధికారులు,ఆర్డీవో, తుడా మరియు జిల్లా ఉన్నతాధికారులు తో కలిసి ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టితో తిరుపతి నగర భవిష్యత్తు అవసరాలను, పెరుగుతున్న వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ఈ మాస్టర్ ప్లాన్ రోడ్లకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ రోడ్ల నిర్మాణం వల్ల జాతీయ రహదారు లైన చీ-71, చీ-140 లతో పాటు నగరంలోని శెట్టిపల్లి, కరకంబాడి,తిరుచానూరు, మంగళం తదితర ప్రాంతాలకు చక్కటి కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. ఈ రహదారుల పనులను అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో, నిర్దీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మరియు భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. తిరుపతిలోని ప్రత్యేకమైన, చారిత్రక చెరువులను సమగ్రంగా సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.తుడా ఆధ్వర్యంలో చెరువులను అభివృద్ధి చేస్తూ, వచ్చదనం పెంపొందించి ప్రజలకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సీఎం గారు దిశానిర్దేశం చేశారన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులతో పాటు,స్థానిక ప్రజలకు ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో ఈ మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాన్ని శంకుస్థాపన చేసినందుకు ముఖ్యమంత్రి గారికి యావత్ తిరుపతి జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.

బ్రహ్మచారిణి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ

-సాయినగర్ దుర్గాదేవి ఆలయంలో విశేష పూజలు

వేంపల్లె, అక్టోబర్ 12 (కదిలించే వార్త):



వేంపల్లె పట్టణంలోని సాయినగర్‌లో వెలసిన శ్రీ దుర్గాదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండో రోజు అమ్మవారు బ్రహ్మచారిణి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ అర్చకుడు శాకల్య విష్ణుశర్మ నేతృత్వంలో అమ్మవారికి పంచామృత అభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని బ్రహ్మచారిణి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వలువురు భక్తులు తాత్కాలిక ఉభయదారులుగా వ్యవహరించగా, వారిని దుశ్శాలువలతో సత్కరించి అమ్మవారి చీరను అందజేశారు. వేద మంత్రోచ్చారణతో ఆశీర్వదించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు ఎం. రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. పది రోజులపాటు ఆలయంలో శ్రీచక్రార్చన, సహస్రనా మార్చన, కలశపూజ, జపహోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నెల 20న మధ్యాహ్నం శమీ దర్శనం అనంతరం సాయంత్రం 4 గంటలకు మంగళవాయిద్యాలు, బాణ సంచా నడుమ దుర్గమ్మ గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరారు.

వేంపల్లెలో గజలక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత

-శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

వేంపల్లె, అక్టోబర్ 12 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని 122 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు రెండో రోజు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం వాసవి మాత గజలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, పాలకవర్గం, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో మంగళవాయిద్యాల నడుమ వేద మంత్రోచ్చారణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించి, అనంతరం గజలక్ష్మీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం శ్రీ వాసవి కళ్యాణ మండపంలో శ్రీ వాసవి కోలాట బృందానికి చెందిన మహిళలు కోలాట ప్రదర్శనతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగ్ కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్ట పోలీస్ బందోబస్తు. ఎస్పీ

-భక్తుల భద్రత, రద్దీ నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత.

-వాహనసేవల సమయంలో అప్రమత్తంగా ఉండాలి.. భక్తుల మనోభావాలను గౌరవించాలి. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు. టీటీడీ సీ వీ అండ్ ఎస్ఓ. మురళీకృష్ణ.

తిరుపతి కదిలించే వార్త 12 అక్టోబర్

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వాహనసేవలను భక్తులు ప్రశాంతంగా, సురక్షితంగా దర్శించుకునేలా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ సీవీ అండ్ ఎస్ఓ కె.వి. మురళీకృష్ణ, తిరుమల పోలీస్ కంట్రోల్ రూమ్‌లో బందోబస్తు విధులకు వచ్చిన పోలీసు అధికారులతో సంయుక్తంగా సమావేశమై భద్రతా ఏర్పాట్లు, రద్దీ నియంత్రణ, విధుల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల భద్రత, సౌకర్యాలే పోలీసుల ప్రధాన ప్రాధాన్యతలని పేర్కొన్నారు. వాహనసేవల సమయంలో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. మాడ వీధులు, వాహనసేవల మార్గాలు, క్యూలైన్లు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల్లో రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తూ, భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు చేపట్టి, తొక్కిసలాట వంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి మనోభావాలను గౌరవించాలని జిల్లా ఎస్పీ సూచించారు. భద్రతా విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూనే, భక్తులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. భక్తులకు ఏదైనా సమస్య ఎదురైతే తక్షణమే స్పందించి సహాయం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు సమాచారం చేరవేస్తూ వేగంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

-బ్రహ్మోత్సవాలకు కుటుంబ సమేతంగా వచ్చే భక్తుల దృష్ట్యా చిన్నారులు తప్పిపోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని

జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న బయో ట్యాగింగ్ సదుపాయాలు, హెల్ప్‌డెస్క్‌లు, సహాయ కేంద్రాలను సమర్థవంతంగా వినియోగిస్తూ, తప్పిపోయిన చిన్నారులు లేదా ఇతర భక్తులను త్వరితగతిన గుర్తించి వారి కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై నిరంతర నిఘా ఉంచాలని, భద్రతా తనిఖీలను కచ్చితంగా నిర్వహించాలని, అందుబాటులో ఉన్న సీసీటీవీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ వ్యవస్థలను సమన్వయంతో వినియోగించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు సులభంగా చేరుకునేలా మార్గాలను అందుబాటులో ఉంచాలని, భక్తులకు పోలీసుల సహాయం అవసరమైనప్పుడు డయల్ 112ని ద్వారా సంప్రదించవచ్చని తెలియజేయాలని సూచించారు. టీటీడీ సీవీ అండ్ ఎస్ఓ కె.వి. మురళీకృష్ణ, మాట్లాడుతూ, శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలను సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ, టీటీడీ విజిలెన్స్ విభాగం, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విధులు కేటాయించిన ప్రతి పోలీసు అధికారి తన పరిధిలోని ప్రాంతంపై పూర్తి అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల్లో క్రమబద్ధమైన రాకపోకలు జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. భద్రతా తనిఖీలు, రద్దీ నియంత్రణ, తప్పిపోయిన వ్యక్తులకు సహాయం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన వంటి అంశాల్లో నిర్దేశించిన విధివిధానాలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంతమైన వాతావరణంలో వాహనసేవలు జరిగేలా ప్రతి విభాగం బాధ్యతాయుతంగా వనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఎస్పీ పరిధిలోని అధికారులు సూచించారు. రద్దీ పరిస్థితులు, భక్తులకు ఎదురయ్యే సమస్యలు, భద్రతాపరమైన పరిణామాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, అవసరమైన చర్యలను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అప్రమత్తత, క్రమశిక్షణ, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలు, రద్దీ నియంత్రణ, సమర్థవంతమైన బందోబస్తే లక్ష్యంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తోందని అన్నారు.



తిరుమలలో శ్రీవారికి తిరుపతి కొడై గొడుగుల సమర్పణ కార్యక్రమానికి హాజరైన డా. పసుపులేటి హరిప్రసాద్

తిరుమల కదిలించే వార్త 12 అక్టోబర్

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి పవిత్రమైన తిరుపతి కొడై గొడుగులను సమర్పించే కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ PAC సభ్యులు, రాష్ట్ర జాయినింగ్ కమిటీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ హాజరయ్యారు. తమిళనాడుకు చెందిన వసంత్ గారి బృందం ఆధ్వర్యంలో తిరుమలలో నిర్వహించిన ఈ పవిత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఎస్వీబీసీ చైర్మన్ శ్రీధర్ వర్మ కూడా పాల్గొన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతి కొడై గొడుగులను సమర్పించడం అనాదిగా వస్తున్న భక్తి సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుంది. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించే ఈ పవిత్ర గొడుగులకు తిరుమల శ్రీవారి ఉత్సవాల్లో విశిష్టమైన స్థానం ఉంది. తమిళనాడు నుంచి వసంత్ గారి బృందం ఈ గొడుగుల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా దక్షిణ భారతదేశంలో తరతరాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలు, శ్రీవారిపై భక్తులకున్న అచంచలమైన విశ్వాసం మరోసారి ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా డా. పసుపులేటి హరిప్రసాద్ శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రజలందరి శ్రేయస్సు కోసం ప్రార్థించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవారి దివ్య ఆశీస్సులు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రజా సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి నిరంతరం కొనసాగాలని స్వామివారిని ప్రార్థించారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తులకు ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పవిత్ర వేడుకలని, ఇటువంటి సందర్భాల్లో భక్తులు సమర్పించే కానుకలు, నిర్వహించే సేవా కార్యక్రమాలు భక్తి సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి , ఎస్వీబీసీ చైర్మన్ శ్రీధర్ వర్మ , తమిళనాడుకు చెందిన వసంత్ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సంక్షోభంలో రైతులు.. వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి

-రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

-కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్

వేంపల్లె, అక్టోబర్ 12 (కదిలించే వార్త):

రాష్ట్రంలో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారని, వారిని అప్పుల ఊబి నుంచి కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల పాలవుతున్నారని, కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో 54 శాతం లోటు వర్షపాతం నమోదైందని, దీంతో రాష్ట్ర ప్రభుత్వం 388 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిందని గుర్తుచేశారు. ఈ పరిస్థితుల్లో రైతులకు రుణమాఫీ అమలు చేసి, వారిని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ఒక్కో రైతు కుటుంబానికి రూ. 2 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేయడం వల్ల సుమారు 40 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం కూడా రూ. 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసిందని పేర్కొన్నారు. తమిళనాడు ప్రభుత్వం సహకార బ్యాంకుల్లో తీసుకున్న వ్యవసాయ రుణాలను రూ. 75 వేల వరకు మాఫీ చేయడంతో 13.34 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలిగిందన్నారు. కర్ణాటక ప్రభుత్వం సైతం రూ. 2 లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ అమలు చేసిందని వివరించారు.ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని నిర్మాణం కోసం రెండో విడత భూ సమీకరణలో భూములిచ్చిన రైతులకు రూ. 1.50 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్రంలోని రైతులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి రుణమాఫీపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ములం రెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి, వేముల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, చక్రాయపేట మండల అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, సీనియర్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, బద్రీనాథ్, రాఘవయ్య, బుల్లెట్ రాజా తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ సమన్వయకర్తగా దాసరి రవిశంకర్

-స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యం

-100 శాతం స్ట్రైక్‌రేట్‌తో పవన్ కళ్యాణ్‌కు విజయాన్ని బహుమతిగా అందిస్తాం

వేంపల్లె అక్టోబర్ 12(కదిలించే వార్త):

పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్తగా దాసరి రవిశంకర్ నియమితులయ్యారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని 26 పార్లమెంటు, 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల కమిటీలను ప్రకటించారు. ఇందులో భాగంగా పులివెందుల నియోజకవర్గ బాధ్యతలను దాసరి రవిశంకర్‌కు అప్పగించారు.ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.పులివెందుల నియోజకవర్గంలో జనసేన పార్టీ పోటీ చేసే అన్ని స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. 100 శాతం స్ట్రైక్‌రేట్‌తో అన్ని స్థానాల్లో గెలిచి, ఆ విజయాన్ని పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు బహుమతిగా అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.



106 కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

-మౌలిక సదుపాయాల కల్పనతో నగర జీవన విధానం మార్పు: కమిషనర్ జయకృష్ణ



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 12 అక్టోబర్

తిరుపతిలో నగరపాలక సంస్థ పరిధిలో 106 కోట్ల రూపాయల హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ నిధులతో మౌలిక సదుపాయాలు మెరుగు పరచనున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ వధకం కింద రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, డివైడర్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. గొల్లవాణిగుంట పరిధిలోని శ్రీనివాస నగర్ లో సోమవారం ఉదయం హైబ్రిడ్ యాన్యుటి మోడల్ పథకం(హ్యామ్) కింద నిర్మించనున్న సిసి రోడ్డుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ జయకృష్ణ, ఎన్డీఏ కూటమి నాయకులు భూమి పూజ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కార్పొరేషన్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. హైబ్రిడ్ యాన్యుటి మోడల్ పథకం కింద 106 కోట్లు కేటాయించి నగర సుందరీకరణకు వారు సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. హ్యామ్ వధకం కింద చేపట్టే పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కార్పొరేషన్, మున్సిపాలిటిల్లో వెయ్యి కోట్లకు పైగా నిధులతో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కమిషనర్ జయకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా తిరుపతికి 106 కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేటాయించారని ఆయన చెప్పారు. ఈ నిధులతో రోడ్లు, పార్కులు, డ్రైనేజీ, వీధి దీపాలు, డివైడర్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పాటుతో నగర జీవన విధానం మారిపోతుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్ ల విజన్ తో నగర రూపురేఖలు మారుతాయని ఆయన తెలిపారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, టిడిపి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ జేబి శ్రీనివాస్, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, ఎస్. ఈశ్యామ్ సుందర్, ఈ.ఈ.గోమతి, డి.ఈ రమణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

-ఎస్సై శ్రీనివాసులు

కమలాపురం కదిలించే వార్త అక్టోబర్ 12

ం రానున్న స్థానిక ఎన్నికల్లో ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రౌడీషీటర్లు, ట్రబుల్మాంగర్స్, ఇది వరకు ఎన్నికల్లో కేసులున్నవారితో కలిపి ఇప్పటివరకు 125 మందిని బైండోవర్ చేశామని, గొడవలు చేస్తారని సమాచారం ఉన్న మరికొంతమందిని బైండోవర్ చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో పోలీసు బందోబస్తు నిర్వహిస్తామన్నారు. బైండోవర్లో ఉన్నవారు నిబంధనలు ఉల్లంఘిస్తే వారి నుంచి రూ.2 లక్షలు వసూలు చేసి కోర్టుకు జమచేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరారు.



ప్రజల కోసం శ్రమిస్తూ, తమ కష్టసుఖాల్లో అండగా ఉంటా

-ఇంటింటా ప్రచారంలో దూసుకుపోతున్న తూగుట్ల మధు

-జండా మాను వీధిలో బ్రహ్మరథం పట్టిన స్థానికులు

-పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మనిషేనంటున్న జనం

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 12:

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎన్నికల జోరు ఊపందుకుంది.తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల బరిలో ఉన్న ప్రముఖ నేత తూగుట్ల మధుసూదన్ రెడ్డి చేపట్టిన ఇంటింటా ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.?తాజాగా జండా మాను వీధిలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు.వదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూ, తమ కష్టసుఖాల్లో అండగా ఉండే నాయకుడిగా తూగుట్ల మధుకు మంచి గుర్తింపు ఉందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.గతంలో 2013 మున్సివల్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ కంచుకోటగా భావించే సమయంలోనే 3వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా గెలుపొంది తన సత్తా చాటారని.రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ ఆయన విజయం ఖాయమని టీడీపీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.పోటీలో ఎవరొచ్చినా తగ్గేదే లేదని, మున్సిపల్ ఎన్నికలలో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించేందుకు పులివెందుల ప్రజలు సిద్ధంగా ఉన్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



వివో ఏ ను తొలగించాలంటూ వినతి



కడప అక్టోబర్ 12 కదిలించే వార్త

పోలి అప్పరాజు పేట వివోఏ దయాకర్ ను విధుల నుంచి తొలగించాలని కోరుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు కడప డిఆర్డిఏ పిడి రాజేశ్వరికి ఫిర్యాదు చేశారు. సోమవారం రాజంపేట నియోజకవర్గంలోని పోలిఅప్పరాజు పేటకు చెందిన సుమారు 50 మంది మహిళలు కడప కలెక్టరేట్ చేరుకుని నిరసన వ్యక్తం చేసి ఆమెకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ వివోఏ గా ఉన్న దయాకర్ స్వయం సహాయక బృందాలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ప్రతి పనికి కమిషన్ తీసుకుంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే నీపై కేసులు పెడతానంటూ బెదిరిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే సమావేశాలు నిర్వహిస్తూ తప్పుడు పేర్లతో రుణాలు తీసుకొని మమ్మల్ని వడ్డీ చెల్లించాలంటూ వేధిస్తున్నాడన్నారు. తక్షణమే ఆయనను విధుల నుంచి తొలగించాలని లేకపోతే మేమందరం మూకుమ్మడిగా స్వయం సహాయక సంఘాల నుంచి తొలగిపోతామని డిఆర్డిఏ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డాక్టర్రాజ్యలక్ష్మి శనివారం తానే స్వయంగా విచారణ చేస్తానని తదనంతరం తగు చర్యలు తీసుకుంటానని భరోసా ఇవ్వడంతో మహిళలు తిరిగి వెళ్లారు. నిరసనలు సుమారు 30 స్వయం సహాయక బృందాల సభ్యులు పాల్గొన్నారు.

మేయర్ టికెట్ కోసం కుతంత్ర రాజకీయాలా?

-అలంఖాన్ పల్లి లక్ష్మిరెడ్డి పైన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలెంపల్లి సుబ్బారెడ్డి



కడప అక్టోబర్ 12 కదిలించే వార్త

అలాంఖన్ పల్లి లక్ష్మిరెడ్డిని ఉద్దేశించి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెంపల్లి సుబ్బారెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం కడప నగరంలోని తన కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప మేయర్ టికెట్ ఆశిస్తే సరిపోదు. పార్టీ కోసం కూడా పనిచేయాలి. పార్టీ కోసం నిజంగా పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలా? లేక పదవుల కోసం ఆశపడే వారికి ప్రాధాన్యత ఇవ్వాలా? అనే అంశంపై అధిష్ఠానానికి స్పష్టత ఉందని అన్నారు. మై టీడీపీ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాల్లో లక్ష్మిరెడ్డి ఎంతవరకు పాల్గొన్నారో లేదో సమాధానం చెప్పాలని సుబ్బారెడ్డి ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలైనా, అసెంబ్లీ ఎన్నికలైనా పార్టీ నిర్ణయాలను గౌరవించాలని సూచించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.భూ కబ్జాలు, అవ్వుల్చిచ్చిన వారిని మోసం చేయడానిక పూటకో మాట మానుకో లక్ష్మి రెడ్డి అంటున్న పాలేంపల్లె సుబ్బారెడ్డి. ఎవరికి ఏ పదవి ఇవ్వాలనే విషయం పార్టీ అధిష్ఠానానికి తెల సని, గాలి ప్రచారాలు మానుకోవాలని పాలెంపల్లి సుబ్బారెడ్డి మీడియా ముఖంగా స్పష్టం చేశారు.

పార్టీల జెండాలు కాదు.. నగర అభ్యర్థే ముఖ్యం!

-స్వతంత్ర మేయర్ అభ్యర్థిగా కల్లూరు వీణా దేవి



కడప అక్టోబర్ 12 కదిలించే వార్త

పార్టీల జెండాలు, రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా స్వతంత్రంగా ప్రజల ముందుకు వస్తున్నానని కల్లూరు వీణా దేవి తెలిపారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా తాను పోటీ చేయనున్నట్లు పేర్కొంటూ నగర ప్రజల ఆశీస్సులు, ఆదరణ కోరారు. కల్లూరు విజయానంద రెడ్డి సతీమణి కల్లూరు వీణా దేవి మాట్లాడుతూ.. నగర అభివృద్ధికి మహిళా శక్తి ఎంతో అవసరమని, మహిళల భాగస్వామ్యంతోనే ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. రాజకీయ పార్టీల జెండాల కంటే నగర అభ్యర్థి వ్యక్తిత్వం, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ముఖ్యమని పేర్కొన్నారు. కడప నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నానని తెలిపారు. నగర ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నదే తన అభిమతమని పేర్కొన్నారు. “నేను మీ నగర ఆడబిడ్డను.. మీ ఆశీస్సులతో ప్రజాసేవకు అంకితమవుతాను. కడప నగర అభివృద్ధి కోసం నాకు మద్దతు ఇవ్వండి” అని కల్లూరు వీణా దేవి నగర ప్రజలను కోరారు.

కనుల పండుగగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

-మీనాక్షి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు

-భక్తిశ్రద్ధలతో హోమ పూజలు





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 12

పులివెందుల పట్టణ పరిధిలో దేవీ నవరాత్రి ఉత్సవాలు కనుల పండుగగా కొనసాగుతుండగా, మీనాక్షి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అమ్మవారి శాలలో రెండవ రోజు సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శర్మ మరియు ఓలమయ్య ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు మరియు ఉభయదారుల పర్యవేక్షణలో ఉదయం అభిషేకం మహా మహా మంగళ హారతులు తదితర పూజా కార్యక్రమాల అనంతరం ఉభయ దారుంచే గణపతి ఆవాహిత కోణాలు ధన్వంతరి హోమం మీనాక్షి హోమం తదితర విశేష పూజలు కొనసాగాయి. అనంతరం సాయంకాల సమయాన వాసవి అమ్మవారు మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తమ ముక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ పది రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలలో వాసవి అమ్మవారు వివిధ అలంకారంలో దర్శనమిచ్చునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆశించారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటుచేసి అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు మరియు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి పార్టీ

అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

-మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైయస్సార్సీపీ

-ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న వైయస్ మనోహర్ రెడ్డి

-మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి విస్తృత ప్రచారం





పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 12'

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు నారాయణ కాలేజ్ రోడ్ మరియు ఆర్డీవో కార్యాలయం ఎదురు వీధుల్లో ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు.?ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ స్థానిక ప్రజలతో మమేకమయ్యారు.కాలనీవాసులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను,క్షేత్రస్థాయి అవసరాలను అడిగి తెలుసు కున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో జరిగిన, జరగబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ, రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.?పర్యటన సాగిన వీధుల్లో స్థానిక ప్రజలు,మహిళలు వైయస్ మనోహర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తుంటే వైయస్సార్సీపీ అభ్యర్థుల విజయం ఖాయమని నేతలు ధీమా వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,వార్డు సమన్వయకర్తలు, కార్యకర్తలు,స్థానిక యువకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుమల పెద్దశేష వాహనంపై శ్రీ మలయప్ప కనువిందు

తిరుమల కదిలించే వార్త 12 అక్టోబర్

తిరుమలలో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు శ్రీ గోవిందరాజస్వామి అలంకారంలో ఏడుతలల స్వం ్ణశేషవాహనంపై(పెద్ద శేషవాహనం) తిరుమాడ వీధులలో భక్తులను అనుగ్రహించారు. ఆదిశేషుడు తన పడగ నీడలో స్వామివారిని సేవిస్తూ పాన్పుగా దాస్యభక్తిని చాటుతున్నాడు. ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరంలో బలరాముడుగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా ఉన్నవాడు శేషుడు. ఈయన శ్రీభూదేవి సహితుడైన శ్రీవేంకటేశ్వరుని వహిస్తూ తొలిరోజు భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనాలపై స్వామివారు కనువిందు చేయనున్నారు.ఈ



కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ.



ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ భాస్కర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతి సేవా సదన్ ఆధ్వర్యంలో స్టడీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

కమలాపురం కదిలించే వార్త అక్టోబర్ 12

కమలాపురం నగర పంచాయతీలోని ఆర్ఎన్ రోడ్డు లో క్రియేటివ్ విజన్ అకాడమీ ద్వారా విశ్వశాంతి సేవా సదన్ ఆధ్వర్యంలో , స్టడీహాల్ మరియు డిజిటల్ లైబ్రరీని ఎమ్మెల్యే వుత్త చైతన్యరెడ్డి వారి చేతుల మీదుగా స్టడీ హాల్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను పూలమాలతో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టడీ హాల్ ద్వారా ఎందరో నిరుద్యోగులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎద గాలిని వారు మాట్లాడారు. నిరుద్యోగులకు చదువు కొనుటకు అవసరమైన పుస్తకాలు తమ వంతుగా కొన్ని అందిస్తావని అన్నారు పోటీ పరీక్షలకు సిద్ద మరుతువు వారికి ఇదొక చక్కని “స్టడీస్ హాల్ అని అన్నారు. కావున అందరూ దీనిని ఉపయోగించుకొని మంచి



స్థాయిలోకి రావాలని ఆయన అన్నారు. అలాగే విశ్వశాంతి సేవా



సదన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంబనని ప్రముఖ రాజకీయ నాయకులు, అధికారులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

వరాహి దేవి అలంకరణలో అమ్మవారు

కమలాపురం కదిలించే వార్త అక్టోబర్12

నగర పంచాయతీ వరిధిలోని అమ్మవారిశాలలో వెలసిన శ్రీ మత్స్యకాపరమేశ్వరీదేవీ శరన్నవరాత్రి మహోత్సావాలను ఈ నెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి వెంకట రమణయ్య, కోశాధికారి మాలేపాటి మల్లికార్జున తెలిపారు. సోమవారం రెండవ రోజు వారాహి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం ఆలయ పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు వంపిణీ చేశారు అదేవిధంగా 13న రాజరాజేశ్వరీ దేవీ, 14న మధుర మీనాక్షిదేవి, 15న అన్నపూర్ణదేవి అలంకారం(తోటోత్సవం), 16న సరస్వతిదేవి(బిందె సేవ) అలంకారం, 17న వెంకట లక్ష్మీదేవి, 18న దుర్గా దేవి (మహిశాసురమర్ధిని) అలంకారం, 19న కనక మహాలక్ష్మీ అలంకారం (హోమాలు), 20న విజయలక్ష్మీ దేవి (గ్రామోత్సవం) అలంకారంలో దర్శనమిస్తారని వివరించారు. 21 వ తేదీన పాన్పు సేవ (వసంతోత్సవం) అలంకారంలో కన్యకా పరమేశ్వరీ దేవి దర్శనమిస్తారని తెలిపారు. మహిళా మండలి ఆధ్వర్యంలో పట్టణంలో వెలసిన అమ్మవారి శాలలో దేవీ శరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తారని అదేవిధంగా ప్రతిరోజు అమ్మవారి శాలలో రా తీసి మహిళలకు బహుమతులు పంపించేస్తారని వారు తెలిపారు



జేజే గురు ఆధ్వర్యంలో వైభవంగా సామూహిక లక్ష కుంకుమ పూజ

-వీరవరం వనదుర్గ అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భవానీ భక్తులు

కిర్లంపూడి,అక్టోబర్ 12 (కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శ్రీ వీర వెంకట బ్రహ్మ (జేజే గురు) ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటలకు పేటతుళ్లు కార్యక్రమం నిర్వహించగా, సాయంత్రం 6 గంటల నుంచి భవానీ భక్తుల కోసం సామూహిక లక్ష కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సూర్య దత్త శర్మ, శ్రీ మోహన్ దత్త శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ రేగడమిల్లి రామదేవ్ శర్మ (రాంబాబు) పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భవానీ భక్తులు సామూహిక లక్ష కుంకుమ పూజలో పాల్గొని వనదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణంలో



ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

బాధిత కుటుంబాలకు అండగా జ్యోతుల నవీన్





-రూ.78 వేల సీఎం సహాయనిధి చెక్కుల వంపిణీ

జగ్గంపేట అక్టోబర్ 12 (కదిలించే వార్త) :

స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల వంపిణీ కార్యక్రమం నిర్వహించారు.జగ్గంపేట మండలం గుర్రంపాలెం శివారు సగరపేటకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు రూ. 78,000 విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. సీఎం సహాయ నిధి ద్వారా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నియోజకవర్గంలో తమ సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు జీనుమణి బాబు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఎస్ ఏ గఫూర్, సీనియర్ టిడిపి నాయకులు కుంచే తాతాజీ, మండల టిడిపి ఉపాధ్యక్షులు పోండ్రు బాలనాగు, నక్క వెంకటేష్, బత్తుల వెంకన్న, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రగతిలో “టాప్ 10 ప్రొఫెషనల్ స్కిల్స్ ఫర్ ఇంజనీర్స్” అనే అంశంపై అవగాహన సదస్సు





గండేపల్లి అక్టోబర్ 12 (కదిలించే వార్త):

స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు “టాప్ 10 ప్రొఫెషనల్ స్కిల్స్ ఫర్ ఇంజనీర్స్” అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించామని, ఈ కార్యక్రమానికి వక్త గా ప్రొఫెసర్ కె.వి.ఎస్.జి. మురళీ కృష్ణ ఫార్మర్ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్, జె.ఎన్.టి.యు.కె., కాకినాడ విచ్చేసారని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియచేసారు.ఈ కార్యక్రమానికి వక్త గా విచ్చేసిన ప్రొఫెసర్ కె.వి.ఎస్.జి. మురళీ కృష్ణ మాట్లాడుతూ, ప్రగతి యూనివర్శిటీలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ అంశాలలో విద్యని ప్రేరేపించే తార్కిక విషయాలను వివరించి, “జీవితం ఒక పెద్ద హాస్యం, చదువును నిర్లక్ష్యం చేసే ఏ విద్యార్థి అయినా జీవితాంత కుంటివాడిలా నడుస్తాడు” అని ప్లేటో చెప్పిన సూక్తిని వివరిస్తూ, విద్య యొక్క ప్రాధాన్యతను, విద్యపై ఆశక్తి పెంపొందించుకునే విధానాలను వివరించారు. అనంతరం ఆయన రచించిన బికమింగ్ జీనియస్, టాప్ 20 ప్రొఫెషనల్ స్కిల్స్, లీడర్షిప్ త్రో 30 లాంగ్వేజెస్, ఎ.ఐ. టూల్స్ అప్లికేషన్స్ అనే పుస్తకాలలోని కొన్ని ఆశక్తికరమైన అంశాలను వివరిస్తూ విద్యార్థులలో విద్యపై దృఢ సంకల్పాన్ని పెంపొందించారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మేనేజ్మెంట్ ఎం. వి. హరనాధబాబు,వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి. నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఐచర్ వాహన స్టాండ్ తొలగించకండి

-కలెక్టర్ కు వినతి పత్రం జూజ సాకే హరి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

ప్రధాన జీవనోపాధిగా కొనసాగుతున్న ఐషర్ స్టాండ్ తొలగిస్తే తీవ్రంగా నష్ట పోతామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి ఆవేదన చెందారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఓ ఆనంద్ ను ఐషర్,బొలెరో వాహనాల యజమానులు డ్రైవర్లతో కలిసి స్టాండ్ తొలగిస్తే మా బతుకుల బజార్ లో పడతాయని స్టాండు యధావిధిగా కొనసాగేలా చూడాలని కోరుతూ సాకే హరి ఆధ్వర్యంలో నతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా బళ్లారి,కళ్యాణ్ దుర్గం రోడ్డు మధ్యన ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద వాహనాలు స్టాండ్ ఏర్పాటు చేసుకుని బాడుగులు నడువుకుంటూ 50 కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. స్మార్ట్ సిటీ పేరుతో స్టాండ్ తొలగిస్తున్నాము మీరు ఇక్కడి నుంచి ఖాళీ చేసి వెళ్లి పోవాలని ఉన్నఫలంగా హెచ్చరించడంతో యజమానులు,డ్రైవర్లు





ఆందోళన చెందడం జరుగుతోందన్నారు. ఇప్పటికే ఎన్నో ఏళ్లుగా బాడుగులకు స్థావరంగా గుర్తింపు పొందిన స్టాండ్ తొలగిస్తే తాము చాలా ఇబ్బంది పడతామని అధికారులు ప్రజాప్రతినిధులు మా బాధలు అర్థం చేసుకొని యధావిధిగా ఇప్పటివరకు కొనసాగిన చోటనే ఐషర్,బొలెరో వాహనాలకు స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు.ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద కొంత భాగాన్ని మాత్రమే స్టాండుకు కేటాయించాలని కలెక్టర్ ను కోరగా అందుకు సానుకూలంగా స్పందించడము సంతోషమన్నారు.కార్యక్రమంలో వాహనాల యజమానులు రామాంజ నేయులు. శ్రీనివాసులు. రాజు.హరినాథ్.రామయ్య.ధనుంజయ్య.రాధ కృష్ణ.షబ్బీర్,రవి నాయక్.కాశీమ్.గజరాజు. నరసింహ రెడ్డి,గజరాజుతో పాటు జే ఏ సీ నాయకులు పాల్గొన్నారు.

బలిజ కళ్యాణమంటపం పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ అంబికా, ఎమ్మెల్యే అమిలినేని







-ఆగిన కళ్యాణమంటపం కోసం 30 లక్షల ఎంపీ నిధులు

-కళ్యాణదుర్గం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే..ఎంపీ అంబికా

-రాష్ట్ర ప్రభుత్వ నిదులే కాకుండా స్వంత నిధులతో కూడా అభివృద్ధి చేస్తున్నారు..

-కళ్యాణమంటపం పూర్తి చేసి బలిజలకు అందిస్తాం..ఎమ్మెల్యే అమిలినేని

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకువచ్చి కళ్యాణదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా అవసరమైతే తన స్వంత నిధులు కూడా వెచ్చించి అభివృద్ధి చేస్తున్నాడని, ప్రతి కులానికి ఒక కళ్యాణమంటపం ఉండాలనే ముందుగా నాకు వచ్చే నిధులను కళ్యాణమాంటపాలకు కేటాయిస్తున్నానని తెలిపారు..గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రారంభమైన కళ్యాణమంటపం వైసీపీ ప్రభుత్వంలో ఆగిపోయిందని ఎన్నికల ముందు తాను 10లక్షల రూపాయలు అందించిన పూర్తికాకపోవడంతో బెంగళూరులో ఇతర కంపెనీ వాళ్ళతో కూడా 15 లక్షలు అందించామని అయినా పూర్తి



కాలేదని ఎంపీ గారికి విషయం చెప్పి 30 లక్షల రూపాయలు నిధులు కేటాయించామని త్వరలోనే అన్ని హంగులతో కళ్యాణమంటపం పూర్తి చేస్తామని తెలియజేసారు..నేడు కళ్యాణ దుర్గం పట్టణంలోని బలిజ కళ్యాణమంటపం వనులకు



శంకుస్థాపనను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, బలిజ సంఘం నాయకులు, టీడీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేవట్టడం జరిగింది..

వడ్డెర సోదరులకు స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించండి..ఎమ్మెల్సీ రమాదేవి







-ఎన్నో ఏళ్ల నిరీక్షణ వడ్డెర సోదరుల కల నేడు సాకరం..ఎంపీ అంబికా

-ఆదరణ పథకం 3 ద్వారా వడ్డెరలకు సబ్సిడీతో పరికరాలు అందిస్తున్నాం

-ఎన్నికల్లో నాకు అత్యధిక మెజార్టీ ఇచ్చిన వడ్డే కాలనీ వాసులను గుండెల్లో పెట్టుకుంటా...ఎమ్మెల్యే అమిలినేని

-ఎన్నికలు జరగకుండా ఆపాలని వైసీపీ నాయకులు కుట్రలు పన్నుతున్నారు

-వడ్డే ఓబన్న కళ్యాణమంటపానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్సీ రమాదేవి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు..

-ఎంపీ నిధులు 55 లక్షల రూపాయలతో కళ్యాణమంటపం నిర్మాణం కానుంది

కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 12 :



ఎన్నికల్లో నాకు అత్యధికంగా మెజార్టీ అందించిన వడ్డే కాలనీని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని, ఎన్నికలు జరగకుండా వైసీపీ నాయకులు కోర్టుల్లో కేసులు వేయించి కుట్రలు పన్నుతున్నారని, ఎన్నికలు జరిగితేనే కేంద్ర ప్రభుత్వం నుంచి మన రాష్ట్రానికి 15 వేల కోట్లు వస్తాయని, ఆ నిధులు వస్తే గ్రామాల అభివృద్ధి జరుగుతాయని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు .నేడు కళ్యాణదుర్గం మున్సిపాలిటీ వడ్డే కాలనీలో ఎంపీ నిధులు 55 లక్షల రూపాయలతో నిర్మాణం కానున్న వడ్డే ఓబన్న కళ్యాణమంటపానికి ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, వడ్డెర సోదరులు, టీడీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు భూమిపూజ చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ వాడ్డే ఓబన్న కళ్యాణమంటపాన్ని అద్భుతంగా నిర్మించి మీకు అందిస్తామని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించి వారి కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతోనే వారికి ప్రేమతో కానుకగా అందిస్తున్నామని అన్నారు..గత పాలకులు నిర్లక్ష్యంగా నిధులు మంజూరు చేయడం అరకోర పనులు చేయడం అర్ధాంతరంగా ఆపేయడమే తప్ప ఏ ఒక్కటి కూడా పూర్తి చేయలేదని, మన ప్రాంతంలో వడ్డెర సోదరులు 95 శాతనికి పైగా తెలుగుదేశం పార్టీకి విధేయులని వారికి కళ్యాణమంటపం కావాలని అడిగిన వెంటనే ఎంపీ నిధులను కేటాయించడం జరిగిందని, స్థానిక ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థి ఎవరైనా వారిని మంచి మెజార్టీతో గెలిపిస్తే మనం ఇంకా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని, మరో సారి మన అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

పేద ప్రజలను ముఖ్యమంత్రి సహాయనిధితో ఆదుకుంటున్నారు..ఎమ్మెల్సీ రమాదేవి







-జిల్లాలోనే అత్యధికంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 కోట్లకు పైగా అందించారు..ఎంపీ అంబికా

-ఆపన్నులకు అండగా కూటమి ప్రభుత్వం.. ఎమ్మెల్యే అమిలినేని


- ప్రజల సంక్షేమమే మన సంక్షేమంగా ముఖ్యమంత్రి బావిస్తున్నారు..

- వైసీపీ నాయకులను నమ్మి మోసపోకండి..కలసి అభివృద్ధి చేసుకుందాం

-వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు ఇవ్వలేదు..పవన్ కళ్యాణ్ నిధులు అందించి ఆదుకున్నారు

-ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ రమాదేవి, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు..

కళ్యాణదుర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 12 :



కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎక్కువగా బడుగు బలహీనవర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నారని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దరకాస్తు చేసుకున్న ఏ ఒక్క ముఖ్యమంత్రి సహాయనిది అప్లికేషన్ వెనక్కి పంపకుండా ఎప్పటికప్పుడు నిధులు కేటాయించి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందిస్తున్నారని గత ప్రభుత్వంలో ఒక్కరికి కూడా అందించిన పాపాన పోలేదని ఇది నిరంతరం కొనసాగుతుందని, ఇక్కడ పార్టీలకు అతీతంగా సహాయం చేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. నేడు ప్రజావేదిక నందు ఎంపీ అంబికా లక్ష్మీనారాయ, ఎమ్మెల్సీ రమాదేవి, పార్టీ పరిశీలకుడు రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ కన్వీనర్లు, మార్కెట్ యార్డు చైర్మన్, డైరెక్టర్లు, పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు బాధితులు హరిజన రాజప్ప 22,795 రూపాయలు, జీ తిప్పమ్మ 1,38,888 రూపాయలు, బెల్లంకొండ రామ్మూర్తి 2,08,167 రూపాయలు, కుర్లగుండ సిద్దప్ప 85,613 రూపాయలు, జీ చంద్రశేఖర్ 2,10,325 రూపాయలు, ఎస్ అఖిల్ 1,22,292 రూపాయలు, పోలూరు రామాంజినేయులు డెత్ భార్య అరుణమ్మ 1,19,617 రూపాయలు, జీ మల్లారెడ్డి 1,43396 రూపాయలు, ఏ భార్గవ్ రామ్ చైల్డ్ ఉప్పర బేబీ శ్యామల 20,000 రూపాయలు, నింగప్ప లోకేష్ 16,084 రూపాయలు, గౌనిమానితోట తారకేశ్వర్ 2,23,536 రూపాయలు, గట్టు సుధాకర్ 1,50,000 రూపాయలు, నాగలక్ష్మి 21,900 రూపాయలు, దానరి సుధామని 25,000 రూపాయలు, వరలక్ష్మి 2,04,682 రూపాయలు, గొల్ల చిట్టెమ్మ 25,541 రూపాయలు, బోయ జ్యోతి 48,907 రూపాయలు, గొల్ల అఖిల్ చైల్డ్ గొల్ల సురేష్ 50,509 రూపాయలు, బీ బందెన్న 25,541 రూపాయలు, పాలవల్లి రక్షిత 34,255 రూపాయలు, రొద్దం మహబూబ్ సుభాని 88,916 రూపాయలు, రాచగొర్ల తిమ్మరాజు 66,538 రూపాయలు, బేబీ ఆఫ్ తమ్మగారి అనిత కేరాఫ్ బచిలప్ప ప్రకాష్ 30,795 రూపాయలు, జింకల నారాయణమ్మ 20,000 రూపాయలు, పిట్ల సునీత 25,541 రూపాయలు, బోయ పెద్ద బొమ్మయ్య 46,942





రూపాయలు, పుట్టమ్మ 30,028 రూపాయలు, గొల్ల నాగరాజు 1,18,080 రూపాయలు, మండి రామేజబీ 16,114 రూపాయలు, హరిజన మనోహర 41,324 రూపాయలు, గంగవరం తిమ్మారెడ్డి 41,200 రూపాయలు, కే గోవిందు 42,365 రూపాయలు, తంబూరి చిన్న తిప్పేస్వామి 25,000 రూపాయలు, తాష బద్రున్ 25,795 రూపాయలు, బోయ తిమ్మరాజు 22,732 రూపాయలు, కర్లకుంట పాలన్న 32,795 రూపాయలు, శివలింగప్ప 19,850 రూపాయలు, బోయ సుజాత 23,920 రూపాయలు, మాదిగ గురు సాయి కృష్ణ 35,332 రూపాయలు, నేసే వెంకటేషులు 20,000 రూపాయలు, చేనేంకి శిరీష 25,000 రూపాయలు, వై ఈశ్వరప్ప 24,884 రూపాయలు, నారాయణ 55,335 రూపాయలు, గాజుల సుబ్రహ్మణ్యం 1,39,892 రూపాయలు, ఆర్ పవన్ కుమార్ 26,883 రూపాయలు, మూలింటి దివ్య 22,460 రూపాయలు, రాంపురం సుశీలమ్మ 46,295 రూపాయలు కాగా మొత్తం 47 మంది బాధితులకు 30.05 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పంపిణీ చేశారు..

సమాచారాన్ని నిర్ణీత వ్యవధిలో అర్జీదారులకు అందించాలి

-డిఆర్ఓ ఏ.మలోల..



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

సమాచార హక్కు చట్టం కింద సమాచారాన్ని నిర్ణీత వ్యవధిలో అర్జీదారులకు అందించాలని డిఆర్ఓ ఏ.మలోల సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆర్టీఐ వారోత్సవాల్లో భాగంగా సమాచార హక్కు చట్టంకు సంబంధించి ఆయా శాఖల హెచ్ఓడిలకు, పిఐఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ం సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద ఆయా శాఖల పిఐఓలు, ఏపిఐఓల వివరాలు ప్రదర్శించే నోటీస్ బోర్డులను ఆయా కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలన్నారు. 41బి వివరాలు తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం కింద అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, కలెక్టరేట్ పిఐఓ అలెగ్జాండర్, సూపరింటెండెంట్లు వసంతలత, రియాజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెళ్లిటైడ్డ్ పిఎండిఎస్ లో పంటల సాగు చేపట్టాలి

-వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

ఎల్-నినో' ప్రతికూల పరిస్థితులల్లో వ్యవసాయ, ఉద్యాన శాఖల పరిధిలో ఏ పంటలు సాగుచేసినా పెళ్లిటైడ్డ్ పిఎండిఎస్ (Pre-Monsoon Dry Sowing) పద్ధతిలో సాగు చేస్తూ ఏపీసిఎన్ఎఫ్ పద్ధతులు అవలంభించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), అగ్రికల్చర్, ఎన్ఆర్ఈజిఏ, రెవెన్యూ, రీసర్వే, పట్టదారు పాసు పుస్తకాల పంపిణీ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, ఏపీఎంఐపీ, జల్ జీవన్ మిషన్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఓలు, సంబంధిత శాఖల మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి భూమిలోను పెళ్లిటైడ్డ్ పిఎండిఎస్ విధానంలో పంటల సాగు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలోనూ పెళ్లిటైడ్డ్ పిఎండిఎస్ కింద వంటల సాగు కావాలని, ప్రతి గ్రామంలోనూ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, ఏపీసీఎన్ఎఫ్ ఫార్మర్ సిబ్బంది ఉన్నారని, పెళ్లిటైడ్డ్ పిఎండిఎస్ సాగు లేకపోయినా, రైతుకు అవగాహన లేకపోతే సమేత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. పెళ్లిటైడ్డ్ పిఎండిఎస్ సాగులో రైతులకు అవసరమైన టెక్నికల్ సలహాలు అందించాలన్నారు. హార్టికల్చర్ కింద ప్రతి ప్లాంటేషన్ పెళ్లిటైడ్డ్ పిఎండిఎస్ లో 100 శాతం సాగు చేయాలని, డ్వామా కింద న్యూ ప్లాంటేషన్ సింగల్ మోనోక్రాఫింగ్ కాకుండా మిక్స్డ్ మల్టిపుల్ క్రాప్స్ సాగు చేయాలని, ఈ విషయమై డ్వామా పీడీ, ఉద్యాన శాఖ డిడి మానిటర్ చేసుకోవాలన్నారు. డీఆర్డీఏ, ఏపీసిఎన్ఎఫ్ సమన్వయం చేసుకుని ప్రత్యేకంగా మండల సమైక్యలలో, గ్రామ సమైక్యలలో చర్చించాలన్నారు. పెళ్లిటైడ్డ్ పిఎండిఎస్ గురించి రైతులలోకి విస్తృతంగా వెళ్లగలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ 2026 ఈ-పంట నమోదును వేగంగా చేపట్టాలని, ఇప్పటివరకు 10.8 శాతం ఈ-పంట నమోదు పూర్తి కాగా, మూడు నాలుగు రోజుల్లో మొత్తం ఈకేవైసి పూర్తి చేయాలని, ఇందుకోసం ఆయా శాఖల సచివాలయం సిబ్బందిని కేటాయించాలని, ఈ విషయమై ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ తీసుకొని వ్యవసాయ శాఖ జెడి మానిటర్ చేయాలని ఆదేశించారు. డ్వామా పరిధిలో పల్లె పండుగ 3.0 కింద సిసి రోడ్డు పనులకు సంబంధించి 1,326 పనులు మంజూరు కాగా, అందులో 1,030 సిసి రోడ్లు గ్రౌండ్ చేశారని, మిగిలినవి వెంటనే గ్రౌండ్ చేయాలన్నారు. బిటి రోడ్లకు సంబంధించి 39 పనులు మంజూరు కాగా, అందులో 33 పనులు పురోగతిలో ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పల్లె పండుగ కింద 10 గ్రావెల్ రోడ్డు పనులు మంజూరు కాగా, 8 గ్రౌండ్ కావడం జరగగా, మిగిలినవి వెంటనే గ్రౌండ్ చేసి పనులను వేగంగా చేపట్టాలన్నారు. జలధార, జలహారతి ఫేజ్2 పనులు పూర్తి చేయించాలని, డైలీ లేబర్ కి టర్న్ అవుట్ కి సంబంధించి ఎన్ఎంఎంఎస్ అటెండెన్స్ లో పురోగతి చూపించాలని, ప్రతి ఒక్కరూ యావరేజ్ మైంటైన్ చేయాలని, లేబర్ మొబిలైజేషన్ చేపట్టాలని ఆదేశించారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకి సంబంధించి నవంబర్ నెలలో 49 గ్రామాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ఈకేవైసి పూర్తిగా చేయించాలని, బుక్ ప్రింటింగ్ యాక్సెప్ట్ చేసి పాసు పుస్తకాలు వచ్చేలా చూడాలన్నారు. ఏపీఎంఐపీ పరిధిలో డివోక్యు, నాన్ సబ్సిడీ కలెక్షన్ చాలా ముఖ్యమని, ఇందులో మరింత పురోగతి సాధించాలని, ఈ విషయమై కిందిస్థాయిలో ప్రతిరోజు మానిటర్ చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ఎఫ్.హెచ్.టి.సి.ఎస్ కింద 627 పనులు మంజూరు కాగా, అందులో 426 పనులు పూర్తికాగా 67.94 శాతం పూర్తయిందని, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు ఎఫ్.హెచ్.టి.సి.ఎస్ లక్ష్యాలను చేరుకునేందుకు మరింత పురోగతి తీసుకురావాలని, ఈ విషయమై ప్రతివారం ఫాలో అప్ చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. అడల్ట్ ఎడ్యుకేషన్ కింద అక్షరాంధ్ర కార్యక్రమం 1,37,248 మంది నమోదు కాగా, వారంతా ప్రతిరోజు అటెండెన్స్ నమోదు చేసేలా చూడాలని, ఈ విషయమై ఎంపీడీవోలు ప్రతిరోజు మానిటర్ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, పద్మావతి, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, హార్టికల్చర్ డిడి ధనుంజయ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, వయోజన విద్య ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా.కె.వెంకటేశ్వర్లు, జిల్లా స్వర్ణ గ్రామ వార్డు కార్యాలయాల అధికారి నాసర రెడ్డి, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథ్ రెడ్డి, ఏపీసీఎన్ఎఫ్ ఎస్పీఎం నవీన్, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, సర్వే ఎడి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్

-అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి

-ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 296 అర్జీలు స్వీకరణ

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,అక్టోబర్ 12:



ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (PGRS) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 296 అర్జీలు రాగా, వాటిపై తగు చర్యలు తీసుకుని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,ఎన్డిసి విజయ కుమారి తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం చెరువులో 1,47,000 చేప పిల్లల విడుదల..







సింగనమల, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం చెరువులో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (PMMS) కేంద్ర పథకం కింద రెండో విడతగా 1,47,000 చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ, అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, వారి జీవనోపాధికి భరోసా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మత్స్య సంపద యోజన ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ, అర్హులైన మత్స్యకారులకు సబ్సిడీపై సహాయం అందిస్తోందన్నారు. ఆదరణ-3 పథకం ద్వారా వలలు, పడవలు వంటి అవసరమైన పనిముట్లను అందిస్తూ మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోందన్నారు. అలాగే, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు 20 వేలు ఆర్థిక సహాయం అందించడం, సముద్ర మత్స్యకారులకు డీజిల్, పెట్రోల్ రాయితీలు కల్పించడం వంటి చర్యలతో వారి కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి సహకారంతో గ్రామీణాభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. మత్స్యకారుల అభ్యున్నతికి అవసరమైన ప్రభుత్వ సహాయ సహకారాలు నిరంతరం అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెస్త సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు జాతీయ స్థాయి గుర్తింపురావడం గర్వకారణం

-తల్లిపాలు లేని శిశువుల ఆకలి తీర్చడం దైవకార్యం

-డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలత, మిల్క్ బ్యాంక్ సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

అనంతపురంలోని ప్రభుత్వాస్పత్రిలో ఏడాది కిందట ప్రారంభించిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు జాతీయ స్థాయి గుర్తింపు రావడం గర్వంగా ఉందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గుజరాత్ స్టాచ్యూ ఆఫ్ యూనిటీ కేంద్ర ప్రభుత్వం అనుసంధానంతో నిర్వహిస్తున్న నమన్వై ప్రతిష్టాన్ వడేదార స్వచ్ఛంద సంస్థ నేషనల్ చేంజ్ మేకర్ అవార్డులను ఆయా రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 51 మందికి ఆ సంస్థ ప్రతినిధి డాక్టర్ అజయ్ రాంకా ఇటీవల ప్రదానం చేశారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుంచి అవార్డుకు ఎంపికైన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి(అనంతపురం జీజీహెచ్ డిప్యూటీ ఆర్.ఎం.ఓ.) డాక్టర్ గుజ్జుల హేమలత ఒక్కరే కావడం జిల్లాకి దక్కిన గౌరవంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ ఆవరణలోని రెవెన్యూ భవన్ లో సోమవారం నిర్వహించిన పీ.జీ.ఆర్.ఎస్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం అనంతరం డాక్టర్ హేమలత, ఆమె బృందం కలెక్టర్ ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. అవార్డును చూపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛమైన, నిస్వార్థమైన సేవలకు ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందని అన్నారు. తల్లి పాలు అందక ఎంతో మంది చిన్నారులు ఆకలితో అలమటించే పరిస్థితుల్లో.. ఒక తల్లి తన బిడ్డకు కావలసినంత పాలు ఇచ్చాక మిగులు పాలను సేకరించి, వాటిని భద్రపరిచి.. తల్లి పాలు లేని పిల్లలకు పాలు ఉచితంగా ఇవ్వడం ద్వారా పసికందులను ప్రాణాపాయం నుంచి కాపాడుతున్న తీరు అద్భుతమని కొనియాడారు. స్వచ్ఛందంగా పాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్న తల్లులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా ప్రారంభించిన ఏడాదిన్నర వ్యవధిలోనే అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు జాతీయ స్థాయి అవార్డు రావడం గొప్ప విషయం అని, దాని వెనుక చిత్తశుద్ధి, అంకితభావం, నిస్వార్థమైన సేవాభావం దాగి ఉన్నాయని స్పష్టం చేశారు. ఇదే స్ఫూర్తితో సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ వైద్యులు డాక్టర్ హరిణి, డాక్టర్ రాధిక, డాక్టర్ ప్రవీణ్, మిల్క్ బ్యాంక్ స్టాఫ్ నర్సులు సునీత, మానస, బోయ సుకన్య, హైమావతి, రమాదేవి, సిబ్బంది రాధ, వల్లవి, నాగమణి, సాయికుమార్, వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలుఎ

...సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

-చెన్నంపల్లి పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అనంతపురం రూరల్ ఏఎస్పీ అశ్విన్ మణిదీప్ IPS



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అనంతపురం రూరల్ సబ్ డివిజన్ ఏఎస్పీ అశ్విన్ మణిదీప్ ఖూా పేర్కొన్నారు. సోమవారం ఆయన బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలకు చెందిన పలువుర్ని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని విధిగా పాటించాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

- పోలింగ్ కేంద్రాల క్షేత్రస్థాయి పరిశీలన

అనంతరం ఏఎస్పీ చెన్నంపల్లి గ్రామాన్ని సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన ముందస్తు జాగ్రత్తలపై సంబంధిత పోలీసు అధికారులకు తగిన సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం సీఐ ఎం.సుబ్బరాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో ధర్మవరం

నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు





-నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు.. ప్రజలకు తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

ధర్మవరం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబరు 12:--

ధర్మవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో నీటి సమస్యలను తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి, సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలు, కాలనీలను గుర్తించి, అక్కడ తాగునీటి సరఫరాను పునరుద్ధరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

-కలెక్టర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశాలు...

ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఉన్నట్లు ఆదివారం మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. సత్యసాయి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, నియోజకవర్గంలోని ఏయే మండలాల్లో, ఏయే గ్రామాల్లో నీటి ఎద్దడి ఉందో సమగ్రంగా గుర్తించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో నీటి సరఫరాకు ఆటంకం కలిగిస్తున్న సమస్యలను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టి ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌తో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.

-నీటి ట్యాంకులు, పైప్‌లైన్ల మరమ్మతులకు ప్రాధాన్యం...

గ్రామాల్లో నీటి సరఫరా వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు (ఓహెచ్ఎస్ఆర్), పైప్‌లైన్లు, పంపింగ్ వ్యవస్థల్లో సమస్యలు ఉన్నచోట మరమ్మతులు చేపట్టి, నిలిచిపోయిన నీటి సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు. ప్రజలకు తాగునీరు అందించడంలో నిర్లక్ష్యం వహించకుండా, సమస్య పరిష్కారమయ్యే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

-కునుకుంట్ల ఎస్సీ కాలనీలో నీటి సరఫరా పునరుద్ధరణ...

మంత్రి ఆదేశాల మేరకు తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సరఫరాకు ఆటంకంగా ఉన్న ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (ఓహెచ్ఎస్ఆర్) పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులు పూర్తి చేసి, సోమవారం నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో ఆ కాలనీ ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇదే తరహాలో నీటి ఎద్దడి ఉన్న ఇతర ప్రాంతాల్లోనూ సమస్యలను గుర్తించి, మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరాను మెరుగుపరిచే పనులు ప్రారంభించారు.

-బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలపై ప్రత్యేక దృష్టి...

నియోజకవర్గంలోని బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నీటి ట్యాంకులు, పైప్‌లైన్లు, ఇతర సరఫరా వ్యవస్థల్లో మరమ్మతులు అవసరమైన చోట పనులను వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. గ్రామాలవారీగా సమస్యలను పరిశీలిస్తూ, తాగునీటి సరఫరా పునరుద్ధరణకు ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు.



-వ్రజలకు తాగునీరు అందించడమే లక్ష్యం...

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగా తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. సమస్యలు ఉన్న గ్రామాల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిశీలించి, క్షేత్రస్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.

ఐదు లక్షల రూపాయల ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

అనంతపురం నగరంలోని రాణి నగర్ నందు బ్రహ్మంగారి గుడి ఆవరణం వద్ద ఐదు లక్షల రూపాయల ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎంపీ నిధులు కింద ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల స్థానిక రాణి నగర్, బ్రహ్మంగారిగుడి భక్తులకు, గుత్తి రోడ్, మార్కెట్ తదితర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, సురక్షితమైన నీటిని తాగడం వల్ల ఆరోగ్యం బాగుపడుతుందని, పేదల అత్యధికంగా నివసించే ప్రాంతంలో ఈ ప్లాంటు అన్ని రకాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గురు ప్రసాద్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, సీనియర్ సంఘం నాయకులు ఎస్ఆర్ నాగభూషణ్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు

నిర్ణీత గడువులోపు పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి..





-పి.జి.ఆర్.ఎన్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా.. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, వెంకట నారాయణ, రమేష్ రెడ్డి, కిరణ్మయి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 441 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. అందులో రెవెన్యూ క్లినిక్ కు సంబంధించి 232 అర్జీలు, ఇతర అర్జీలు 209 రావడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని, అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జీల పరిష్కారంపై నిత్యం మానిటర్ చేయాలని ఆదేశించారు. క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపించాలని, ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులతో మానిటర్ చేస్తూ అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం చూపించరాదన్నారు. ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ కు సంబంధించి పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, వ్యతిరేకతను తగ్గించాలని ఆదేశించారు. డిటిసి, డ్వామా, పీఆర్, ఎండోమెంట్, తదితర శాఖల ఆధ్వర్యంలో సానుకూల ప్రజా దృక్పథం మరింత మెరుగుపడేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

-పి.జి.ఆర్.ఎన్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి :

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగువరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ.ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచించారు. క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ https://pgrs.ap.gov.in/Home/QRGrievanceFeedback |£" చేరుతుందని అన్నారు. ఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.





-వ్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎన్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎన్ఈ శేషాద్రి శేఖర్, పీఆర్ ఎన్ఈ సుబ్బరాయుడు, సివిఓ బాలాజీ నాయక్, డిటిసి వీర్రాజు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాషా, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్‌చంద్, డిసిఓ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.కె.వెంకటేశ్వర్లు, డీఎస్ఓ శోభారాణి, హార్టికల్చర్ డిడి ధనుంజయ్, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, జిఎస్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి నాసరరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, ఏపిఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, ఐసిడిఎస్ పిడి సాజిదాబేగం, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు వసంతలత, రియాజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం









-ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలి

-క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

-బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి..

-ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా, వ్యతిరేకత రావాలన్నా ప్రభుత్వ ఉద్యోగుల పని తీరే

-మనమంతా కలిసి కట్టుగా ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిద్దాం

-పుట్టపర్తి స్వర్ణ వార్డు ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

పుట్టపర్తి, కదిలించే వార్త, అక్టోబర్ 12:

పుట్టపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా అధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జానకీ రామయ్య కళ్యాణ మండలం లో సోమవారం పుట్టపర్తి స్వర్ణ వార్డు ఉద్యోగులు, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ, రహదారులు తదితర మౌలిక వసతులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఎదురైనా సత్వరమే స్పందించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, అలాంటి పరిస్థితులకు తావివ్వకుండా ప్రతి ఉద్యోగి అంకితభావంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పుట్టపర్తి పట్టణ అభివృద్ధి మనందరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సేవలందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తూ, పుట్టపర్తి పట్టణాన్ని సమష్టి కృషితో ప్రగతి పథంలో నడిపించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెల రోజుల్లో 200 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించాం

-ఇది మా ప్రభుత్వ అభివృద్ధి వేగానికి నిదర్శనం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

-నగరంలో కోటి 14లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

-సీసీ రోడ్లు, డ్రైనేజీలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

-రెండేళ్లలో రూ.300 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామన్న ఎమ్మెల్యే







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

ం నెల రోజుల వ్యవధిలోనే 200 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించామని.. ఇది తమ ప్రభుత్వ అభివృద్ధి వేగానికి నిదర్శనమని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలో సోమవారం కోటి 14లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. పలు డివిజన్లలో సీసీ రోడ్లు, డ్రైనేజీలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఉదయం 2వ డివిజన్ బిందెల కాలనీలో, 9 మరియు 10వ డివిజన్ల పరిధిలోని భవానీనగర్ పైప్ లైన్ రోడ్డులో 6 సి.సి. రోడ్ల పనులకు, అలాగే 11వ డివిజన్ వినాయకనగర్ మరియు రాజమ్మ కాలనీలలో నూతన సి.సి.రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత 20 నుండి 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని వెల్లడించారు. ఓల్డ్ టౌన్ పరిధిలో ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయి కనెక్షన్ ఇచ్చేందుకు 107 కోట్ల రూపాయలతో భారీ ప్రాజెక్టును ప్రారంభించామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సహకారంతో గత వారంలోనే మున్సిపాలిటీకి మరో రూ. 50 కోట్ల అభివృద్ధి పనులు మంజూరయ్యాయని తెలిపారు. కేవలం రెండేళ్ల కాలంలోనే అనంతపురంలో 300 కోట్లకు పైగా నిధులతో మౌలిక వసతుల సమస్యలను తీరుస్తూ, నగరాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. నగరంలో మౌలిక సదుపాయాల కొరత అనే మాటే వినిపించకుండా, అనంతపురాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి డివిజన్‌లోనూ మేము చేస్తున్న అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

'జిల్లా పోలీస్ పిజిఆర్ఎస్'లో 130 అర్జీల స్వీకరణ







-బాధితులకు చట్టపరిధిలో త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులకు ఆదేశంలి

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

ప్రజాసమస్యల పరిష్కారానికే పోలీసు యంత్రాంగం తొలిప్రాధాన్యం ఇస్తుందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టం' (PGRS) కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 130 అర్జీలు నమోదయ్యాయి. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదునూ చట్టపరిధిలో సమగ్రంగా విచారించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బాధితులకు వేగంగా, పారదర్శకంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబ తగాదాలు, తదితర పిటిషన్లకు సంబంధించిన అర్జీలపై వెంటనే స్పందించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం, అనంతపురం అర్బన్ డీఎస్పీ కరుణాకర్ రావు లు పిటీషన్లు స్వీకరించారు. ఇస్కాన్ సంస్థ ద్వారా పిజిఆర్ఎస్ కు విచ్చేసిన పిటీషనర్లు, వారి సహాయకులకు ఉచితంగా భోజనం అందించారు.

ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు






-మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నియంత్రణపై విస్తృత ప్రచారం

-స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన.

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు గ్రామాలు, కాలనీలు, పట్టణ ప్రాంతాల్లో వర్యటించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై నేరాల నివారణ, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లేదా భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమంలో భాగంగా... ఆయా ప్రాంతాల్లో గంజాయి, మాదకద్రవ్యాల వ్యతిరేక చర్యలు, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ మాదకద్రవ్యాలు, నేరాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాల నివారణలో పోలీసులకు సహకరించాలని అత్యవసర సమయంలో డైల్ 100/ 112 కి సమాచారం అందించాలని జిల్లా పోలీసులు కోరారు.

అనంతపురం అర్బన్ పరిధిలోని రాజీవ్ కాలనీలో పార్టీ ఐడీ కార్డులను పంపిణీ కార్యక్రమం.



-నాయకులకు పార్టీ గుర్తింపు కార్డులను అందజేసిన పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

అనంత కామెంట్స్ :

కార్యకర్తలకు గౌరవం పెంచేందుకే పార్టీ గుర్తింపు కార్డులు పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గౌరవం ఇస్తాం పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తూ మరణిస్తే 5 లక్షలు ఇస్తురెన్స్ ఎంతో అభివృద్ధి చేసాం, సంక్షేమాన్ని అందించాం.. చేసింది చెప్పుకోలేకపోయాం స్థానిక ఎన్నికల నేపథ్యంలోనే కొత్త పింఛన్ అంటూ కూటమి హడావిడి మహిళా సంఘాలకు 24వేల కోట్లు రుణాలు రద్దు చేశాం వైయస్సార్ చేయుత ద్వారా ఏటా రూ.18750 ఇచ్చే వాళ్ళం కూటమి అధికారంలోకి వస్తే 18 ఏళ్ళు నిండిన ప్రతి ఆడబిడ్డకు రూ.1500 ఇస్తామని, అధికారంలోకి వచ్చాక ఆ హామీ ఊసేలేదు జిల్లా కేంద్రంలో కూటమి ప్రజాప్రతినిధుల దోపిడి గురించి కూటమి నాయకులే బయటికి వచ్చి చెప్పే పరిస్థితి రానున్న స్థానిక ఎన్నికల్లో భేదాభిప్రాయాలు వీడి ఐకమత్యం గా గెలుపే ధ్యేయంగా పని చేయండి స్థానిక ఎన్నికల్లో కూటమి కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం కార్యక్రమంలో వైయస్సార్ సీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి, నాయకులు అమర్ నాథ్ రెడ్డి, జూనీ, వెన్నం శివారెడ్డి, మల్లెల వేణు, శ్రీనివాసులు, అంజి, రహీం, హాజీరా బీ, శ్రీరాములు, రంగయ్య, ఓబులేష, సురేంద్ర, రాజేష, భాష, తిమ్మరాజు, నాగేంద్ర, హరి, హనుమ, కొనకొండ్ల సంధ్య, లీలమ్మ, లక్ష్మీనరసమ్మ, శ్రీనివాసులు, జగదీష్, బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో పెట్టిన అక్రమ కేసులకు భయపడేది లేదు.. న్యాయపోరాటానికి సిద్ధం..టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

-రాయదుర్గం కోర్టుకు హాజరైన పూల నాగరాజు



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

వైసీపీ ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ నాయకులపై రాజకీయ కక్షతో అక్రమ కేసులు బనాయించారని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో తనపై నమోదు చేసిన కేసుల విచారణలో భాగంగా ఆయన రాయదుర్గం కోర్టుకు హాజరయ్యారు. పూల నాగరాజు తో పాటు కేసులో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో తెలుగుదేశం పార్టీ నాయకులను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశంతో కేసులు పెట్టినా, పార్టీ నాయకులు ఎవరూ భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడే నాయకులను కేసులతో అణచివేయలేరని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు, ప్రజా సమస్యలపై పోరాటాలకు సమాధానం చెప్పాల్సింది ప్రజల మధ్యనేనని, కేసుల ద్వారా నాయకుల గొంతు నొక్కాలని ప్రయత్నించడం సరైన విధానం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. చట్టంపై తమకు పూర్తి గౌరవం ఉందని, న్యాయస్థానాలపై విశ్వాసంతో న్యాయపోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా ప్రజల కోసం, పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేయడంలో వెనక్కి తగ్గేది లేదు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ప్రజల్లో ఉంటూ ప్రజాసేవను కొనసాగిస్తారు అని పూల నాగరాజు స్పష్టం చేశారు.

రైతులు కరువులో అల్లాడుతుంటే.. కూటమి ఎమ్మెల్యేలు ఎక్కడ నిద్రపోతున్నారు?

-కరువు మండలాల ప్రకటనతో సరిపోతుందా? పరిహారం ఏది.. నిధులేవి.. సహాయక చర్యలేవి?

-రైతుల పాలాల్లోకి వచ్చి సమాధానం చెప్పండి: సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 12 :

జిల్లాలో కరువు కోరలు చాస్తూ రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల జీవితాలను ఛిద్రం చేస్తుంటే కూటమి ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. కరువు మండలాల ప్రకటనలతో చేతులు దులుపుకోవడం కాకుండా, రైతులకు తక్షణ పరిహారం అందించి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరువు రైతులను ఆదుకోవాలని కోరుతూ సంగమేశ్వర సర్కిల్ సమీపంలోని పెట్రోల్ బంక్ నుంచి ఎండిపోయిన పంట మొక్కల ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలోనైనా ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరుతాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెబుతున్న పాలకులు సాగునీటి సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారని ప్రశ్నించారు. తెలుగుగంగ, హంద్రీనీవా, పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులు ఉన్నప్పటికీ జిల్లాలో రైతులకు సాగునీరు అందని పరిస్థితి ఎందుకు కొనసాగుతోందో నమాధానం చెప్పాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి, హార్టికల్చర్ హబ్‌ల పేరుతో ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం, ఎండిపోయిన పంటలు, పెరుగుతున్న అప్పులతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని నిలదీశారు. కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు రైతుల పొలాల్లోకి వెళ్లి సమాధానం చెప్పాలి! రైతులు పంటలు ఎండిపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. గ్రామాల్లో పర్యటించి కరువు పరిస్థితులను పరిశీలించారా? పంట నష్టపోయిన రైతులకు ఎంత పరిహారం ఇప్పించారు? కౌలు రైతులకు ఏం న్యాయం చేశారు? ప్రజల ఓట్లతో పదవులు పొందిన నాయకులు వారి కష్టాల్లో అండగా నిలవకపోతే ఆ పదవులకు అర్థమేమిటన్నారు. కరువు తీవ్రతను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దలాల ప్రకటన కాదు.. రైతుల చేతికి పరిహారం అందాలి! పంటలు పూర్తిగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం, వర్షాభావంతో పంటలు వేయలేక భూములను బీడుగా వదిలేసిన రైతులకు ఎకరాకు రూ.30 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాయదుర్గం, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించాలని కోరారు. ఇన్‌పుట్ సబ్సిడీ నిబంధనలను సవరించి నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించడంతోపాటు పంటల బీమా బకాయిలను వెంటనే చెల్లించాలని, రైతులు, కౌలు రైతుల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రోజుల పని, రోజుకు రూ.600 కూలి కల్పించి, కరువు కాలంలో నెలకు రూ.10 వేల భృతి ఇవ్వాలని కోరారు. పేద కుటుంబాలకు నెలకు 50 కిలోల ఉచిత బియ్యం, నిత్యావసర సరుకులు అందించాలని, విద్యార్థుల ఫీజులు మాఫీ చేసి పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు. రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టి, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం అందించడంతోపాటు వారి పిల్లల విద్య, ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. పశువులకు పశుగ్రాసం, తాగునీరు, ఉచిత పశువైద్య సేవలు కల్పించి, గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. రైతుల భూములను కార్పొరేట్ సంస్థలకు, సోలార్ ప్రాజెక్టులకు కేటాయించే విషయంలో చూపుతున్న శ్రద్ధను రైతుల సమస్యల పరిష్కారంలోనూ చూపాలని ప్రభాకర్ రెడ్డి అన్నారు. కరువు నివారణకు ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్ర కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు న్యాయం జరిగే వరకు సీపీఎం పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. నాగేంద్ర కుమార్, బాలరంగయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, రామ్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్, జగన్‌మోహన్ రెడ్డి, ముత్తుజా, మన్నిళ్ల రామాంజనేయులు, మారుతి, పరమేష్, వెంకటనారాయణ, ఉద్యాన రైతుల సంఘం నాయకులు శివారెడ్డి, జైచంద్రారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సూరి తదితరులు పాల్గొన్నారు. నమస్కారాలతో, ఎస్. నాగేంద్ర కుమార్ సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710